మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

ఆదివారం 7 జనవరి 2024 పేజీలు 8


# నేడు (4)పుస్తకాల పరిచయ సభ

**పాలమూరు మేజర్‌న్యూస్:** నేడు తెలంగాణ సాహితీ రాష్ట్ర అధ్యక్షులు వల్లభాపురం జనార్ధన రచించిన (4) పుస్తకాల పరిచయ సభ జిల్లా కేంద్రంలోని న్యూటౌన్ వాగ్దేవి జూనియర్ కళాశాలలో జరగనుంది. తెలంగాణ సాహితీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమం ఉదయం 10 గంటలకు ప్రారంభం కానున్నట్టు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎం .డి .ఖాజా మొయినుద్దీన్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రముఖ కవి లభాపురం జనార్ధన రాసిన విజయ క్రాంతి ,పహారాకాస్తున్న రాత్రి ,విషయ కౌగిలి 123, యుగ పతాక, పుస్తకాలనుపరిచయం చేయనున్నారు. మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ పీడీ వైద్యం భాస్కర్, సినీదర్శకులు కవి భాస్కరాచార్య, వాగ్దేవి జూనియర్ కళాశాల డైరెక్టర్ విజేత వెంకటరెడ్డి, ప్రముఖ కవులు వనపట్ల సుబ్బయ్య ,బోల యాదయ్య, తెలంగాణ సాహితీ గౌరవ అధ్యక్షులు సురభి జగపతిరావు ,కవి విమర్శకులు తంగిరాల చక్రవర్తి సలహాదారులు సుభాషిణి, పరిమల్ ,ఉపాధ్యక్షులు బాదేపల్లి వెంకటయ్య గౌడ్, ప్రచార కార్యదర్శి ప్రమోద్ కుమార్ ,హాజరుకానున్నట్లు నిర్వాహకులు ప్రకటనలో పేర్కొన్నారు. పరిచయ సభకు హాజరయ్యే అతిథులు,కవులు కళాకారులకు మధ్యాహ్నం భోజనం వసతి కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హౌసింగ్ పీడీ వైద్యం భాస్కర్ రచించిన పాటల సీడీ విడుదల చేయనున్నట్టు పేర్కొన్నారు.



- రాజకీయ ఎత్తుగడా?
- మల్కాజిగిరా?మహబూబ్ నగరా?
- ఆయన పలకడు - వారు కనపడరు
- అయో మయంలో క్యాడర్



# అస్త్ర సన్యాసం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాజకీయాల్లో గెలుపోటములు సర్వసాధారణం.గెలిచిన వారు ముఖ్యంగా ఓడిన వారు తప్పని సరిగా ప్రజల మధ్య ఉండి తనకు మద్దతు ఇచ్చినవారికి పాలకుల నుండి ఎలాంటి ఇబ్బంది లేకుండా కాపాడు కోవల్సిన బాధ్యతకూడా ఉంటుంది. ఐతే ఇటీవలి ఎన్నికల్లో ఓటమి పాలయిన నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మాత్రం కనిపించకుండా కనీసం ఫోన్‌లో నైనా వినిపించకుండా నియోజకవర్గ క్షేత్రాన్ని వదిలి అస్త్ర సన్యాసం చేయడం బిఆర్ఎస్ కార్యకర్తలతో పాటు సామాన్య ప్రజల్లో కూడా చర్చనీయాంశంగా మారింది. చిన్న పిల్లాడినైన తనను ఓడించేందుకు ఇద్దరు సీనియర్లు ఒక్కటయ్యార న్నారు. వారిలో ఒకరిని తనవైపు తిప్పుకున్నారు. ఎన్నికల దాకా ఉప్పు నిప్పులా ఎన్నికల్లో పాలు నీళ్లలా కల్సిపోయినా వ్రతం చెడినా ఫలితం దక్కలేదన్న ఫలితాలు రావడం ఇరువురు నేతలకు షాక్ ఇచ్చినట్లు అయింది. గెలుపును ఎలా ఎంజాయ్ చేశారో ఓటమిని సైతం అదే స్ఫూర్తితో తీసుకోవడం నేతల లక్షణం.ఓటమి బాధనుండి తేరుకుని తిరిగి ప్రజల్లోకి వచ్చి ఇప్పటివరకు నాకు అండగా ఉన్న మీకు నేను అండగానే ఉంటానన్న భరోసా ఇవ్వాల్సి ఉంది. ఐతే నాగర్‌కర్నూల్‌లో మాత్రం అలా జరగడంలేదు.మాజీ ఎమ్మెల్యే మర్రి ఇలా ప్రజలకు అందుబాటులోలేకుండా పోవడం వెనక ఏదైనా ఎత్తుగడ ఉందా రాజకీయంగా ఏమైనా పావులు కదుపుతున్నాడా అన్న చర్చకూడా జరుగుతుంది.

**ఆయన పలకడు అప్పగించిన వారు కనపడరు..**

డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు వెలువడిన కొద్ది రోజులకు నాగర్‌కర్నూల్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మర్రిజనార్ధన్‌రెడ్డి కార్యకర్తల సమావేశంపెట్టి ఇంతకాలం సహకరించిన అందరికి కృతజ్ఞతలు చెప్పాడు. తనకు ఆరోగ్యం బాగాలేదని ఫారెన్ వెలుతున్నాను ఆరునెలలదాకా ఫోన్‌లో

2లో



## లోక్‌సభ ఎన్నికల
# తెరపైకి మాజీలు

- ఆశావహుల్లో స్థానికులతో పాటు స్థానికేతరులు
- బిజెపి, బిఆర్‌యస్‌లో తీవ్ర పోటీ
- కాంగ్రెస్‌లో చల్లా వంశీచందర్‌రెడ్డి ఖరారు..?



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేసేందుకు అనేక మంది ఆసక్తి కనబడుస్తున్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో 7 సెగ్మెంట్ల నుండి ఓట్లు రాబట్టేందుకు వీలుగా ఆయా రాజకీయ పార్టీలు ధీటైన అభ్యర్థులను రంగంలోకి దింపెందుకు ప్రయత్నిస్తున్నారు. ఇక్కడి స్థానం నుండి పోటీచేసేందుకు ఆసక్తి కనబరుస్తున్న వారిలో ముఖ్యంగా ఆశావాహుల్లో స్థానికులతో పాటు స్థానికేతరులు ఎక్కువగా ఉండడం గమనించదగ్గ విషయం. అధికార కాంగ్రెస్ పార్టీ తరపున గతంలో మహబూబ్‌నగర్ నుండి ఎంపిగా పోటీచేసి ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచందర్‌రెడ్డి పేరు దాదాపు ఖరారు అయిందని పార్టీ వర్గాలు భావిస్తున్నారు. నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ అన్ని సెగ్మెంట్లలో పెద్ద ఎత్తున వంశీచందర్‌రెడ్డి పోస్టర్లు వెలిశాయి.

మిగతా 2లో

# ఆర్టీసీ బస్సును ఢీకొన్న ద్విచక్ర వాహనం

## - ఒకరి మృతి మరొకరికి తీవ్ర గాయాలు



గాయపడిన గౌతమ్‌ను అంబులెన్స్‌లోకి తీసుకు వెళ్తున్న పోలీసులు



మృతిచెందిన మహేష్ (ఫైల్)

**పానగల్ (మేజర్‌న్యూస్):** ముందు వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఓవర్ టెక్ చేసేందుకు ప్రయత్నిస్తూ ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సును ద్విచక్ర వాహనం ఢీకొట్టిన ప్రమాద సంఘటన శనివారం పానగల్ మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం పానగల్ మండలంలోని బండపల్లి స్టేజి సమీపంలో పానగల్ నుంచి తెల్లరాళ్ళపల్లి తండాకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు యువకులు ముందు వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఓవర్ టేక్ చేసేందుకు ప్రయత్నించారు, ఇదే క్రమంలో ఎదురుగా వస్తున్న మరో ఆర్టీసీ బస్సును గమనించని ద్విచక్ర వాహనదారులు ఒక్కసారిగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న తెల్లరాళ్లపల్లి తండాకు చెందిన మూడవత్ మహేష్ (20) అక్కడికక్కడే మృతి చెందినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ద్విచక్ర వాహనంపై ఉన్న మరో యువకుడు గౌతమ్ కు తీవ్ర గాయాలపాలు అయ్యాడు. ప్రమాదం జరిగిన సమయంలో ఆర్టీసీ బస్సు డ్రైవర్ ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో వెనక ద్విచక్ర వాహనంపై వస్తున్న బండపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు వెనకనుంచి బస్సును ఢీకొట్టడంతో స్వల్ప గాయాలపాలయ్యాడు, ప్రమాద విషయం తెలుసుకున్న పానగల్ ఎస్సై వేణు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని తీవ్ర గాయాలతో ఉన్న గౌతమ్‌తో

మిగతా 2లో

## అడ్డు వస్తే అడ్డంగా ఇసుక ట్రాక్టర్లతో
# తొక్కేస్తాం

- రైతులపై దాడి చేసిన ఇసుక మాఫియా గ్యాంగ్
- గతంలో పోలీసులపై ఇసుక ట్రాక్టర్లను దూసుకెళ్లిన ఇసుక మాఫియా
- రైతులు పంట పొలాలకు వేసుకున్న పైపులైన్లను వదలని మాఫియా
- రాయలసీమ ఇసుక మాఫియాకు తెలంగాణ నాయకుల అండదండలు
- రెచ్చిపోతున్న ఇసుక మాఫియా పై జిల్లా ఎస్పీ కొరడా రులపించాలని రైతుల వేడుకోలు
- పూడూరులోని కొంతమంది ఇసుక గ్యాంగ్ అవతారం







**అల్లంపూర్ మేజర్ న్యూస్:** రాత్రి అయ్యిందంటే ఆ ప్రాంతమంతా నిశ్శబ్దం ఎవరు తిరగని జన సంచారం ఆ ప్రాంతంలో రాత్రి 9 గంటల తర్వాత ఇసుక గ్యాంగ్ అనే ఒక గ్యాంగ్ ఆ ప్రాంతంలో ఉన్న సంపదను తోడేయడానికి ఎవరు అడ్డు వచ్చినా మాకు ఇవ్వరు అడ్డు తగిలిన అడ్డంగా ఇసుక ట్రాక్టర్లతో తొక్కేస్తాం మా వ్యాపారానికి ఎవరు అడ్డు రాకూడదని కర్రలు రాడ్లు లాంటి వాటితో రాయలసీమకు చెందిన కొంతమంది ఇసుక మాఫియా

మిగతా 2లో

## తెరపైకి మాజీలు

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సభ్యుడు సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులుగా ఉన్న వంశీచంద్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గం నుండి పోటీ చేయకుండా కసిరెడ్డి నారాయణరెడ్డికి ఆ అవకాశం ఇచ్చారు. ఎంపిగా పోటీచేయాలనే ఉద్దేశ్యంతోనే ఆయన అసెంబ్లీ ఎన్నికలకు దూరంగా ఉన్నట్లు తెలుస్తుంది. మహబూబ్‌నగర్ లోక్‌సభ పరిధిలోని వివిధ సెగ్మెంట్లలో ఆయా ఎమ్మెల్యేలతో కూడిన పోస్టర్‌లు వెలువడడం ఇందుకు మరింత బలం చేకూర్చింది. అయితే కాంగ్రెస్ పార్టీలో మరో పారిశ్రామిక వేత్త పేరు తెరపైకి వచ్చింది. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త టిఆర్‌యస్ నాయకుడైన మన్నె జీవన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరితే ఆయనకు మహబూబ్‌నగర్ ఎంపి స్థానం నుండి పోటీచేసేందుకు అవకాశం ఇస్తారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ప్రస్తుతం జీవన్‌రెడ్డి చిన్నాయన మన్నె శ్రీనివాస్ రెడ్డి మహబూబ్‌నగర్ ఎంపిగా కొనసాగుతున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి డా॥ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు డా॥ లక్ష్మారెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పేర్లు బిఆర్‌యస్‌లో వినిపిస్తున్నాయి. అదేవిధంగా బిజెపి తరపున బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు మాజీ మంత్రి డి.కె. అరుణ, మాజీ ఎంపి ఎపి జితేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కోషాధికారి బండారి శాంతికుమార్, రాష్ట్ర బిజెపి నాయకుడు ఆచారి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే బిజెపిలో బిసి కోటాలో టికెట్ ఇస్తే తనకే ఖచ్చితంగా అవకాశం వస్తుందని శాంతికుమార్ తన అనుచరులవద్ద చెబుతున్నారు.

## ఆర్టీసీ బస్సును ఢీకొన్న ద్విచక్ర వాహనం

(మొదటిపేజీ తరువాయి)

పాటు అల్ప గాయాలైన ఆంజనేయులు లను చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ వాహనంలో వనపర్తికి తరలించారు. అక్కడికక్కడే మృతి చెందిన మహేష్ మృతదేహాన్ని ప్రైవేటు వాహనంలో వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గౌతమ్ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోనీ ఏఐజి ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. ప్రమాద సంఘటనపై ఎస్సై వేణును వివరణ కోరగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మహేష్ కుటుంబం సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మహేష్ మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

# అస్త్ర సన్యాసం

(మొదటిపేజీ తరువాయి)

కూడా అందుబాటులో ఉండనని తాను ట్రస్టు ద్వారా ప్రారంభించిన చవకధర అన్నదానక్యాంటిన్‌లో అందరికి స్వయంగా భోజనం వడ్డించి తాను కూడా అక్కడే భోంచేసి కార్యకర్తల వద్ద సెలవు తీసుకుని వెల్లాడు. తాను అందుబాటులో ఉండనందున తననను నీడలా వెన్నంటి ఉండే డిసిసిబి డైరెక్టర్ జక్కా రఘునందన్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్రకార్యదర్శి బైకని శ్రీనివాస్ యాదవ్‌లు అందుబాటులో ఉంటారని సమస్యలు వస్తే వారిని సంప్రదించాలని అప్పగింతలు కూడా చేసి వెల్లాడు. ఐతే వెల్లిన వారంలోగానే తిరిగి స్వదేశానికి వచ్చిన మర్రి నాగర్‌కర్నూల్ వైపు చూడలేదు. ఆయనను కలిసేందుకు వెల్లిన గ్రామ మండలస్థాయి అనుచరులకు కూడా దర్శనం ఇవ్వలేదట. ఇక ఆయన బాధ్యతలు అప్పగించిపోయిన ఇరువురునేతలు సైతం నియోజక వర్గంవైపు కన్నెత్తి చూడలేదు.

**అయోమయంలో నేతలు కార్యకర్తలు..** దశాబ్ద కాలంగా నేతకు వెన్నుదన్నుగా ఉన్న మండలగ్రామస్థాయి నేతలు కార్యకర్తలు ప్రజలు మాజీ ఎమ్మెల్యే గానీ ఆయన అనుంగులు కానీ ఇటు వైపు చూడకపోవడంతో క్యాడర్‌లో గందరగోళం నెలకొంది. రాజకీయంగా ఆర్థికంగా ఇప్పటి వరకు ప్రయోజనాలు పొందిన వారి గొంతులో పచ్చి వెలగకాయ పడ్డట్లు అయింది. ముఖ్యంగా తన వద్ద వివిధ రకాలపనులు చేసే వారికి ప్రభుత్వ పరంగా కార్యాలయాలు ఇతర సంస్థల్లో పనిచేస్తున్నట్లుగా చూపించి వారికి నెలసరి వేతనాలు ఇప్పించేవాడు. ప్రస్తుతం అధికారంలో లేనందున అలాంటి అవకాశాలు ఉండే అవకాశం ఉండదు. నెలరోజులక్రితం వరకు అప్పనంగా ప్రజలసొమ్ము తింటూ ఊడిగం చేసినవారి పరిస్థితి అయోమయంలో పడినట్లు తెలుస్తుంది. ఇక రాజకీయ నేతల సంగతి సరే సరిఇన్నాళ్లు గ్రామాల్లో తాము చేసిన అరాచకాల ఫలితాలు ఎప్పుడు వెలువడుతాయోనన్న భయంతో బిక్కుబిక్కు మంటున్నారట. ఇదే గాక స్థానిక సంస్థల ఎన్నికలు వస్తే తిరిగి తాము గెలిచేదెట్లా ఓడితే అధికాపార్టీతో వేగేదెట్లా అన్న భయంతో తమ నేత ఇచ్చే మనోధైర్యంకోసం ఎదురు చూస్తున్నారట. గెలుపుతో పొంగిపోవడమే గాక ఓటమి వేళ కుంగకపోవడమే రాజకీయనేతకు ఉండాల్సిన లక్షణం అంటున్నారు కార్యకర్తలు .

**పరాభవ భారమా? వెన్ను పోటు ఆవేదనా?..** మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఓటమి తర్వాత నియోజక వర్గం ముఖం చూడకపోవడడానికి గల కారణాల పట్ల భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. అందులో ఒకటి తాను తిరుగులేని నాయకుడినని ఎక్కువగా ఊహించుకోవ డం వ్యతిరేక ఫలితాల నేపథ్యంలో వచ్చిన ఆత్మన్యూనతగా భావిస్తున్నారు కొందరు. తాను ఇంతగా అభివృద్ధి చేశాను, స్వంత డబ్బు ఖర్చుచేశాను, పబ్లిసిటీలో కూడా ఎక్కడా తగ్గలే అయిన ఓటమి తప్పలేదన్న బాధ వెంటాడుతుందని ముఖ్యంగా ఇంతకాలం తన వెంట ఉన్న వారే చివరి క్షణంలో తన ఓటమికి కారకుల వ్వడం తనవెంటఉండి అజ్ఞాతంగా రాజకీయ ప్రత్యర్థికి సహకరించడంలాంటి అంశాల విశ్లేషణలతోఆవేదనచెందుతున్నట్లు కూడాకార్యకర్తల్లో టాక్ కొనసాగుతుంది.

**ఎంపి రేస్‌లో..** తాను విజన్ ఉన్న సిఇఓను అంటూ చెప్పుకునే మాజీఎమ్మెల్యే మర్రిజనార్ధన్ రెడ్డి ఓటమి తర్వాత కూడా తిరిగి పదవిదక్కించుకునేందకు యత్నాలు కొనసాగిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. దశాబ్దకాలంగా అదికార ధనబలాన్ని ఏకకాలంలో రుచిచూసిన మర్రి ఓటమి తర్వాత మాస మంత అధికారం లేకపోతే మడుం బంగారమున్నా విలువ ఉండదన్న విషయాన్ని గుర్తెరిగి తిరిగి ఏదైనా పదవి తెచ్చుకోవాలన్న పట్టుదలతో ఉన్నట్లు తెల్సింది. తాను నియోజకవర్గంలో గెలిచి తీరుతానని ఒకవేళ రాష్ట్రంలో పార్టీ ఓడినా తాను చక్రంతిప్పి తిరిగి అధికారం పొందుతానంటూ తన అనుచరుల వద్ద ఎన్నికల ముందు ధీమా వ్యక్తం చేసినట్లు ప్రచారం జరిగింది. అయితే నియోజకవర్గంలో రాష్ట్రంలో తాను, పార్టీ అధికారం కోల్పోవడంతో రెంటికిచెడ్డ రేవడిలా పరిస్థితి మారింది. అదికారంకావాలంటే నియోజకవర్గాన్ని వదిలి పెట్టక తప్పని పరిస్థితి ఏర్పడినట్లు తెల్సింది. ఈ క్రమంలోనే త్వరలో రానున్నపార్లమెంటు ఎన్నికలపై మర్రిదృష్టి సారించినట్లు తెలుస్తుంది. ఎప్పటినుండో ప్రచారంలో ఉన్న మల్కాజిగిరి, లేదా మహబూబ్‌నగర్ ఎంపి అభ్యర్థిగా బిఆర్ఎస్‌పార్టీ నుండి పోటీకి పావులు కదుపుతున్నట్లు తెల్సింది. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గతంలో కొడంగల్ నియోజకవర్గంలో ఓటమి తర్వాత మల్కాజిగిరిలో ఎంపిగా విజయం సాదించిన నేపథ్యంలో తానుకూడా నాగర్‌కర్నూల్‌లో ఓడిన తర్వాత మల్కాజిగిరినుండి పోటీ చేస్తే గెలవవచ్చన్న సెంటి మెంటుతో ఉన్నట్లు తెల్సింది. మరోఅప్షన్‌గా మహబూబ్‌నగర్ ఎంపిబరిలో నిలిచేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెల్సింది. ఐతేపార్టీ అధిస్టానం మాత్రం మహబూబ్‌నగర్ నుండే మర్రిని ఎంపి ఎన్నికలబరిలో దించేందుకు సుముఖతతో ఉన్నట్లు తెల్సింది.

## తొక్కేస్తాం

(మొదటిపేజీ తరువాయి)

నాయకులు అడ్డంగా తుంగభద్రా నదిలోని ఉన్న ఇసుకను దోచేయడానికి అవతారం ఎత్తి ప్రతిరోజు మూడు పువ్వులు ఆరు కాయలుగా ఇసుకను అడ్డంగా దోచేస్తూ అందిన కాడికి దోచేయడమే వారి అర్థ రాత్రి ఇసుక వ్యాపారంగా చెల్లారేగిపోతున్నారు. ఎంతటి అధికారైనా మాకు అడ్డు రాకూడదని మాఫియా బరితెగించి అధికారులు ఎవరొచ్చినా వారిపై భౌతిక దాడులు చేస్తామని గతంలో సాక్షాత్తు ప్రజలను కాపాడాల్సిన పోలీసులే క్రమ వ్యాపారం జరగకుండా అడ్డుకోవడానికి రాత్రి సమయంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకోవడానికి వెళ్లిన అల్లంపూర్ పోలీసులపైనే అడ్డంగా ఇసుక మాఫియా చెలరేగిపోయి ఇసుక ట్రాక్టర్లతో పోలీసులపై దూసుకు వెళ్లిన సంఘటనలు ఉన్నాయి. ఇంత బరితెగిస్తున్న ఇసుక మాఫియా తన ఆగడాలను అరికట్టాలంటే జిల్లా ఎస్పీ తన పోలీసులతో రంగ ప్రవేశం చేయించి అడ్డంగా తీసుకొని దోచుకు వెళుతున్న అడ్డదారి లో అక్రమ సంపాదనకు అడ్డు అదుపు లేకుండా ఇసుక మాఫియా పై కోరడ రులపించాలని పంటలు పండించే రైతులు ఆ గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీని కోరుతున్నారు. వివరాలలోకి వెళితే జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండలం సింగవరం గ్రామ సరిహద్దులోని పక్కనే తుంగభద్రా నది ఉన్నది. ఆ నదిలో బంగారాన్ని తలపించే ఇసుక ప్రతి సంవత్సరం అగుపిస్తుంది. తుంగభద్రా నది పొడుగునా దాదాపు వందలాది రైతులు తమ పంట పొలాలను పండించుకోవడానికి నదిలో ఉన్న నీటిని పంట పొలాలకు పాలించడానికి మోటార్లను పైపులను వేసుకొని తమ పంటలను ఆరు గానాల కష్టా పడి పంటలను పండిస్తున్నారు. రాత్రి సమయంలో రైతులు తాము వేసుకున్న పంటలకు నీరు పారించడానికి నదిలోకి వెళ్లడం జరుగుతుంది. రైతులు నీటిని ఫారం చేసే సమయంలో రాయల సీమకు చెందిన కొంతమంది ఇసుక మాఫియా గుండాలు రైతులకు అడ్డు తగిలి రైతులు వేసుకున్న పంట పొలాలకు నీరు పారించకుండా రైతులపై దాడులు చేయడం చాలా విడ్డూరం అని రైతులు ఇసుక మాఫియా గుండాలపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- రాత్రి అయితే ఇసుక మాఫియా కు మూడు పువ్వులు ఆరు కాయలు... సింగవరం గ్రామంలోని ఉన్న తుంగభద్రా నది లో ఉన్న ఇసుకను దోచేయడానికి రాత్రి అయిందంటే రాయలసీమ ఇసుక మాఫియాకు మూడు పువ్వులు ఆరు కాయలుగా అవతారం ఎత్తుతున్నారు. ప్రతిరోజు రాత్రి సమయంలో రాయలసీమకు చెందిన 20 నుంచి 30 ట్రాక్టర్లు తెలంగాణ ప్రాంతంలో ఉన్న ఇసుకను దోచేయడానికి సిద్ధమవుతున్నారు. రాత్రి సమయంలో అటువైపు అధికారులు ఎవరూ రారని ప్రణాళికలను రూపొందించుకుని తెలంగాణ సంపదను దోచుకు వెళుతూ లక్షల రూపాయల సంపాదన ధ్యేయంగా వ్యాపారాణి కొనసాగిస్తున్నారు. రాయలసీమ హద్దు నుండి తెలంగాణ ప్రాంతంలోని నదిలోకి రావడానికి నీటిపై రోడ్డును వేసుకొని తెలంగాణ ప్రాంతంలో ఉన్న ఇసుకను యదేచ్చగా దోచేస్తున్నారు. తెలంగాణ ఇసుకను దోచేస్తున్న ఇసుక మాఫిను అడ్డుకుందామంటే అడ్డుకోవడానికి వెళ్లిన ప్రజలపై రైతులపై అడ్డు అదుపు లేకుండా ఇసుక మాఫియా తమ వెంట తెచ్చుకున్న కర్రలు రాడ్లతో దాడులు చేస్తారని భయంతో ఎవ్వరు వారిని అడ్డుకోవడానికి సాహసం చేయడం లేదని సింగవరం గ్రామానికి చెందిన ప్రజలు రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

- రైతులపై దాడులు చేసిన ఇసుక మాఫియా... సింగవరం గ్రామానికి చెందిన కొంతమంది రైతులు కృష్ణ ,కాశీం, గోపాల్, ఫై ఎ0బర్ మహబూబ్ బాషా, లు డిసెంబర్ 28వ తేదీ రాత్రి తమ పంట పొలాలకు తుంగభద్రా నది నుండి నీటిని పాటించడానికి వెళ్లారు. అదే రోజు రాత్రి రాయలసీమకు చెందిన ఇసుక మాఫియా తమ ఇసుక ట్రాక్టర్లను తుంగభద్రా నదిలోని ఇసుకను తరలిస్తూ ఉండగా ఆ గ్రామానికి చెందిన రైతులు మా యొక్క పంట పొలాలకు పారించే పైపులు సైతం తవ్వేస్తున్నారని ఇసుక మాఫియాను ప్రశ్నించ పోగా రాయలసీమకు చెందిన ఇసుక గుండాలు దాదాపు 40 మంది ఒకేసారి రైతులపై దాడులకు దిగి ఆ రైతులను ఒక్కసారి వారిపై దాడులు చేయగా ఆ రైతులు ఎవరికి చెప్పుకోవాలో దిక్కుతోచని స్థితిలో ఉండిపోయారు. నది వెంట వందలాది రైతులు తమ పంట పొలాలకు వేసుకున్న పైపులైన్లు ఇసుక మాఫియా నాయకులు తోడే పుష్కలు పైపులు బయటకు వచ్చి పగిలిపోతుండడంతో చెప్పుకోలేని స్థితిలో రైతులు ఉన్నారని ఆరోపణలు దండిగా వెలువెత్తుతున్నాయి. ఇసుక మాఫిను అడ్డంగా దోచే ఇసుక గుండాల ఆగడాలకు భయభ్రాంతులకు గురవుతున్న రైతులు తమ పంట పొలాలకు వేసుకున్న పైపులైన్లను పగిలిపోతున్న ఏమి చేయలేని స్థితిలో ఉండి వేసుకున్న పంటలు ఎండిపోతుండడంతో అప్పులు తెచ్చుకొని వేసిన పంటలు చేతికి రాకపోవడంతో అప్పులు పెరిగిపోతున్నాయి తప్ప చేసిన అప్పులు తీర్చుకోలేక రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు అని ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు రాయలసీమ ఇసుక మాఫియా తెలంగాణ సంపదను దోచేస్తూ మూడు పువ్వులు ఆరు కాయలుగా లక్షల రూపాయలను దోచేస్తూ సంపదను అక్రమ మూటగట్టుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. దాడులు చేసిన రైతులు అధికారులకు చెప్పుదామన్నా ఎవరు సహసించలేని స్థితిలో ఉన్నారు. సింగవరం గ్రామంలోని కొంతమంది రాజకీయ నాయకులకు ఇలాంటి సంఘటనలు జరిగిన రాయలసీమ ఇసుక మాఫియా నాయకులకి అండదండలు దండిగా ఉన్నాయని ఆ గ్రామంలో చర్చించుకుంటున్నారు.

- రాయలసీమ ఇసుక మాఫియాకు తెలంగాణ నాయకుల అండదండలు... తెలంగాణ సంపదను రాయలసీమ ఇసుక మాఫియా నాయకుడు తో చేయడానికి ప్రధానంగా తెలంగాణ ప్రాంతంలో కొంతమంది రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని ఆరోపణలు దండిగా వెలువెత్తుతున్నాయి. రాయలసీమ ఇసుక మాఫియా నాయకులు రాత్రి సమయంలో దోచేసిన సంపదలు కొంత మొత్తం తెలంగాణ ప్రాంతానికి చెందిన రాజకీయ నాయకులకు ముట్టజెప్పుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. తెలంగాణ ప్రాంతం నుండి అయినా అల్లంపూర్ మీదుగా పోలీసులు రెవెన్యూ అధికారులు సింగవరం గ్రామం వైపు వెళ్లిన వెంటనే తెలంగాణ ప్రాంతానికి చెందిన రాజకీయ నాయకులు రాయలసీమ ఇసుక మాఫియా నాయకులకు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తూ మాఫియా దోచే ఇసుక ట్రాక్టర్లను తప్పిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ మాఫియా నాయకులు ఈ ప్రాంత రాజకీయ నాయకుల అండదండలతో మూడు పువ్వులు ఆరుకాయలుగా ప్రతిరోజు రాత్రి అక్రమ సంపాదన ధ్యేయంగా ఎంచుకొని తమ వ్యాపారాన్ని ముందుకు కొనసాగిస్తున్నారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన ఇసుక మాఫియా గుండాలు తెలంగాణ ప్రాంతానికి చెందిన వారితో రాత్రి అక్రమంగా ఇసుకను తరలించి పగలు వారితో మందు సీసాలతో పబ్బం గడుపుతున్నారు.

- నిద్రపోతున్న మైనింగ్ అధికారులు... జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన మైనింగ్ అధికారులు వారికి కొంతమంది అధికారులు సమాచారం ఇచ్చిన పట్టి పట్టనట్లు ఇసుక మాఫియా పై కోరడ రులపించకుండా నిద్రపోతున్నారని మైనింగ్ అధికారులపై ప్రజలు మండిపడుతున్నారు. సింగవరం ర్యాలంపాడు గ్రామాలలో జరిగే ఇసుక దందా పై గతంలో రెవెన్యూ అధికారులు మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేసిన జిల్లా అధికారులు పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని సాక్షాత్తు అల్లంపూర్ రెవెన్యూ అధికారులు చెప్పుకొస్తున్నారు. ఏది ఏమైనా రాత్రి సమయంలో తుంగభద్రా నది పొడవునా అక్రమంగా ఇసుకను తరలించకపోతున్న మాఫియా పై మైనింగ్ రెవెన్యూ పోలీస్ అధికారులు ముక్కుమూడిగా దాడులు చేసి వారిపై కేసులు నమోదు చేస్తారని ప్రజలు చెప్పుకొస్తున్నారు. ఇకనైనా జిల్లా మైనింగ్ అధికారులు నిద్రపోకుండా అక్రమంగా తెలంగాణ సంపాదనను దోచుకు వెళుతున్న వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి సంపదను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని రైతులపై దాడులు చేసిన మాఫియా పై జిల్లా ఎస్పీ కలెక్టర్ కు త్వరలో ఫిర్యాదు చేస్తామని సింగవరం గ్రామానికి చెందిన గ్రామ ప్రజలు చెప్పుకొస్తున్నారు.

- జిల్లా ఎస్పీ ఇసుక మాఫియా పై కోరడ రులపించాలి... జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ అక్రమంగా రాత్రి సమయంలో అడ్డంగా తుంగభద్రా నదిలోని పుష్కను తరలిస్తున్న ఇసుక మాఫియా పై కోరడ రుపించాలని సింగవరం రేలంపాడు అల్లంపూర్ ప్రజలు కోరుతున్నారు. సింగవరం గ్రామంలోని ఉన్న ఇసుకను దోచేస్తున్న ఇసుక మాఫియా ఆగడాలు రోజురోజుకు ఎక్కువవుతున్నాయని ఒకవైపు రక్షణ కల్పించే పోలీసుల పైన పంటలు పండించే రైతుల పైన ఇసుక మాఫియా నాయకులు దాడులు చేయడం ఎంతో బాధాకరమని రాజకీయ నాయకుల అండదండలతోనే ఇసుక మాఫియా రెచ్చిపోయి ఈ దాడులు చేస్తున్నారని దండిగా మాఫియా పై ఆరోపణలు ఉన్నాయి. గతంలో పోలీసులపై మాఫియా ట్రాక్టర్లతో దూసుకు వెళ్లడంతో అప్పట్లోనే మీడియా కథనాలలో కూడా రావడం జరిగింది. ఇకనైనా జిల్లా ఎస్పీ ఇసుక మాఫియా ఆగడాలను అరికడుగుతారని ఆశిద్దాం.

- **మా సంపదన కోల్పోతున్నాం...** తెలంగాణ ప్రాంతంలోని ఉన్న తుంగభద్రా నదిలో ఇసుకను రాయలసీమ ఇసుక మాఫియా దోచేస్తుండడంతో మా సంపదను కోల్పోతున్నామని అల్లంపూర్ మండలం సింగవరం గ్రామానికి చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ప్రజలు గృహాలు నిర్మించుకోవాలన్నా అధికారుల అనుమతితో ఇసుకను తీసుకువెళ్లాలని హుకుం జారీ చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి మా ప్రాంతంలోని ఉన్న ఇసుకను మేము వాడుకోలేని పరిస్థితిలో ఉన్నామని ఆ గ్రామానికి చెందిన ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కానీ అడ్డంగా రాత్రి సమయంలో రాయలసీమకు చెందిన ఇసుక మాఫియా అడ్డదిడ్డంగా ఇసుకను తరలించకపోతున్నారని ఆరోపణలు నిజాలు బయటకు వస్తున్నాయి ప్రజలు చర్చించుకుంటున్నారు.

- **పై అధికారుల దృష్టికి తీసుకెళ్తాం...** అక్రమంగా సింగవరం గ్రామం పక్కన ఉన్న తుంగభద్రా నది నుండి ఎవరైనా అక్రమంగా మూసుకుని తరలిస్తే పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తాను గతంలో కూడా మా దృష్టికి వస్తే మేము వెళ్లే లోపే ఇసుక ట్రాక్టర్లు అక్కడనుండి వెళ్లిపోయేటివి.

**– ఆర్ఐ శ్రీవాణి**

## ఎయిడ్స్ నియంత్రణపై కళాజాత




**జడ్చర్ల మేజర్‌న్యూస్:** జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మహబూబ్నగర్ వారి ఆధ్వర్యంలో వెన్నెల కల్చర్ల అకాడమీ కళాకారులు శనివారం ఉదయం జడ్చర్ల మున్సిపాలిటీలోని కావేరమ్మపేట, నేతాజీకూడలిలో కళాజాత ప్రదర్శన నిర్వహించారు. కళాకారులు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు ఎయిడ్స్ వ్యాధి నాలుగు మార్గాల ద్వారా వస్తుందని తెలిపారు . కలుషితమైన సూది సిరంజిల ద్వారా, కలుషితమైన రక్తమాటుకుల ద్వారా, హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు వస్తుందని వారు తెలిపారు. అసురక్షిత లైంగిక సంబంధాల ద్వారా వస్తుందని తెలిపారు. తప్పని పరిస్థితిలో కండోమ్ వాడాలని తెలియజేశారు. ఎవరికైనా అనుమానం ఉన్నట్లయితే 1097 టోల్ ఫ్రీ నెంబర్కు ఫోన్ చేయవచ్చని తెలిపారు. హెచ్ఐవి పైన పూర్తి సమాచారం కోసం ప్రతి జిల్లాలో ఏర్పాటుచేసిన సంపూర్ణ సురక్షకేంద్రంలో పూర్తి అవగాహన పొందాలని, సూచనలు తీసుకోవాలని పల్లె సద్దుల ద్వారా ప్రజలకు తెలియజేశారు. మదర్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రతినిధులు అశోక్ ,దివాకర్, వెన్నెల కల్చరల్ అకాడమీ కళాకారులు రవిశంకర్, నర్సింలు, కడపయ్య, యాదగిరి, వెంకటేష్, జ్యోతి, పాల్గొన్నారు.

## ప్రజలు ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి : సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస రెడ్డి



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం మండలంలో ఉన్న వీరంపల్లి గ్రామపంచాయతీ లోని ప్రజా పాలన అభయస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని సింగిల్ విండో చైర్మన్ తో కలిసి సర్పంచ్ ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ రేషన్ కార్డు ఆధార్ కార్డు జతపరిచి దరఖాస్తు ఫారం అందజేయాలని తెలిపారు. ప్రజల నుంచి దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో, ఎంపీ ఓ మహమ్మద్ హైమద్ , గ్రామస్తులు చెన్నారెడ్డి, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మరికల్‌లో అయోధ్య రామయ్య పూజిత అక్షింతలు



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** మండలం పరిధిలోని మరికల్ గ్రామంలో అయోధ్య రామయ్య పూజిత అక్షింతలు ఇంటింటి ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. ఈ నెల 22న అయోధ్యలో రామమందిర కార్యక్రమం సందర్భంగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని అన్నారు. మరికల్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**మక్తల్, రూరల్ మేజర్‌న్యూస్:** మక్తల్ మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో శ్రీరాముల వారి అక్షింతల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హిందూ ధార్మిక సంఘాల ఆధ్వర్యంలో అయోధ్య రాముని అక్షింతలు ఇంటింటికీ తిరుగుతూ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి , వార్డు కౌన్సిలర్ కర్ని లక్ష్మి , కర్ని స్వామి, కావలి వెంకటేష్, శ్రీనివాస్, శ్యామ్, హన్మంతు,ఆంజనేయులు, గోవర్ధన్, రమేష్, లక్ష్మణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రజాలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం : ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి



**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండల కేంద్రంలో శనివారం జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటిసారిగా మండలానికి వచ్చిన ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ తన విజయానికి 670 ఓట్ల మెజార్టీ ఇచ్చి గెలిపించిన రేవల్లి మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రేవల్లి మండలంలో ఇప్పటికే ఐదువేల నుండి 6000 వరకు దరఖాస్తులు వచ్చాయని ఈరోజు కూడా 1000 కి పైగా దరఖాస్తులు వస్తాయని ఎలాంటి సమస్యలు లేకపోతే దరఖాస్తులు ఎందుకు వస్తున్నాయో గత ప్రభుత్వ పాలకులు ఆలోచన చేయాలని అన్నారు. గత పాలకులు ఎవరూ ఉలికి పడొద్దని వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి గెలిచాడని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని కొంతమంది ఎగసిపడుతున్నారని, వారు తగ్గించుకోవాలని అన్నారు. మాజీ మంత్రి హయాంలో జెడ్పీ చైర్మన్ నుండి ఎంపీపీ, జడ్పిటిసి, సర్పంచ్, వార్డు నెంబర్ వరకు ఎవరికీ ఎలాంటి అధికారలు ఇవ్వకుండా తానే అనుభవించాడని, ఇక్కడ ఈయన అక్కడ కెసిఆర్ ఇద్దరు దోచుకొని భవనాలు నిర్మించుకున్నారని, ఆస్తులు కుడబెట్టుకున్నారని వాటన్నింటినీ బయటికి తీస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత, తహసిల్దార్ లక్ష్మీదేవి, స్పెషల్ ఆఫీసర్ దేశ నాయక్, గ్రామ సర్పంచ్ గౌతమి, జెడ్పిటిసి భీమన్న, సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్, ఎంపీటీసీ అంజనమ్మ, కోఆప్షన్ సభ్యులు కాజా, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సత్యశీల రెడ్డి, మండల ప్రెసిడెంట్ వాడల పర్వతాలు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుశ్మాన్ భారత్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి - డా. నరేష్ చంద్ర మెడికల్ ఆఫీసర్



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకం అయిన ఆయుష్మాన్ భారత్ పథకాన్ని అర్హులైన గ్రామీణ ప్రాంత ప్రజలందరికీ చేరే విధంగా మెడికల్ ఆఫీసర్ నరెష్ చంద్ర అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమ ఉద్దేశం ఆయుష్మాన్ భారత్ పిఎం జన ఆరోగ్య యోజన పథకాలు ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన హామీ కార్యక్రమాలని ఆయుష్మాన్ భారత్ పీఎం జన ఆరోగ్య యోజన పథకం కింద ఏటా/ ప్రతి కుటుంబానికి 5 లక్షల బీమా వర్తిస్తుందని అన్నారు.అందుకే ఆబా %ూదీనాూ% కార్డులు జనరేట్ చేసుకోవాలని సూచించారు .అదేవిధంగా పి యం జన ఔషధీ పరియోజన పథకంలో భాగంగా చౌక ధరల్లో మందులు లభిస్తాయని ఇప్పటివరకు ఈ పథకం కింద రాష్ట్రంలో 156 ఔషధ దుకాణాలు ఉన్నాయని తెలియజేశారు అదేవిధంగా పల్లె గడ్డ గ్రామంలో క్షయరోగి ఎన్ ఆంజనేయులుకు పౌష్టికాహారాన్ని అందించేందుకు స్థానిక ఆశా కార్యకర్త రామానుజమ్మ భర్త పాండు గారు ముందుకు వచ్చి పౌష్టిక ఆహారానందించే కిట్టును అందించారు .వారికి స్థానిక సర్పంచ్ చిన్నమ్మ మరియు మెడికల్ ఆఫీసర్ గ్రామస్తులు వైద్య సిబ్బంది పాండు గారిని అభినందించారు. ఇంకా దాతలు ఇలాంటి కార్యక్రమంలో ముందుకు వచ్చి రోగుల పట్ల తమ ఉధారత చాటుకోవాలని బాలమ్మ పిహెచ్ఎన్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది.డి శ్రీనివాస్ , రాములు,ఎం బాలమ్మ,జి బీచ్పల్లి గౌడ్,కలమ్మ సూపర్వైజర్ ,కే శరభ లింగం హెల్త్ అసిస్టెంట్ రజిత ఏఎన్ఎం శకుంతల ఏఎన్ఎం పంచాయతీ కార్యదర్శి,రామానుజమ్మ ఆశా కార్యకర్త పాల్గొన్నారు.

## కౌకుంట్ల మండల కేంద్రంలో అయోధ్య శ్రీరామ మందిర పూజిత అక్షింతల ఊరేగింపు



**కౌకుంట్ల మేజర్ న్యూస్ :** కౌకుంట్ల మండల కేంద్రంలో అయోధ్య శ్రీరామ మందిర పూజిత అక్షింతల ఊరేగింపు, చెన్నకేశవ ఆలయం నుండి కౌకుంట్ల గ్రామం పుర వీధుల అయోధ్యలో బాల రామచంద్రమూర్తి స్వామి వారి పాదాల దగ్గర పూజలఅందుకున్న ఆశీర్వాద అక్షింతలకు ఊరేగింపుగా శోభయాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కౌకుంట్ల మండల సర్పంచ్ స్వప్న కిషన్ రావు,ఉప సర్పంచ్ నీలి నరసింహులు, జెడ్పిటిసి సభ్యురాలు అన్నపూర్ణ శ్రీకాంత్ , వైస్ ఎంపీపీ తుమ్మల సుజాత శేఖర్ రెడ్డి, ఎంపీటీసీ క్రిష్టన్న, వార్డ్ నెంబర్ రవీందర్ రెడ్డి నరేష్ ,నాయకులు కేబీఆర్ గౌడ్, శివకుమార్, గొల్ల ఆంజనేయులు, గుముడాల రఘు గౌడ్, వడ్ల శివ నంద చారి, వడ్ల శివ, వడ్ల బలరాజ్, చంటి గౌడ్ , నీలి ఆంజనేయులు, నాగేశ్వరరావు,చెన్నకేశవ స్వామి భజన మండలి సభ్యులు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు శ్రీరామ భక్తులు పాల్గొన్నారు.

## మతోన్మాద చర్యలను ఖండించాలి : సిపిఐఎం




**పాలమూరు మేజర్‌న్యూస్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద చర్యలను ఖండించాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి ఏ. రాములు కోరారు. ఆ పార్టీ జిల్లా కమిటీ ప్రచురించిన 2024 ఏడాది క్యాలెండర్ ను సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో సీనియర్ నాయకులు ఆర్ .రామ్ రెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లె గోపాల్ ,ఎన్ కురుమూర్తి, చంద్రకాంత్ ల తో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శిగా 18 ఏళ్ళ పాటు పనిచేసిన వనగంటి ఈశ్వర్ పేరుతో 2024 క్యాలెండర్ ను ప్రచురించామన్నారు. ఉమ్మడి జిల్లాలో భూ పోరాటాలు నిర్వహించడమే గాకుండా, కరువు కాలంలో పేదల ఆకలి తీర్చేందుకు అంబలి కేంద్రాలు నడిపారని, సాగునీటి ప్రాజెక్టుల కోసం, వ్యవసాయ కూలీ రేటు పెంచాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఎన్నో పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాముడు పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజల్లో అనైక్యతను పెంచుతుందని ఆరోపించారు. ప్రజా సమస్యలను విస్మరించి మతం పేరుతో లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని ఓడించి భారతదేశాన్ని కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు .కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజ్ కుమార్ వర్ధగాలన్న పాల్గొన్నారు.

## కూలిన ఎంపీడీవో కార్యాలయం ప్రహరీ గోడ

### - ప్రహరీ గోడ నిర్మాణానికై నాలుగు లక్షల జడ్పీ నిధులు - జడ్పిటిసి సభ్యులు మోహన్ నాయక్



**రాజాపూర్, మేజర్‌న్యూస్:** రాజాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న ఎంఆర్సి భవనం, ప్రస్తుత ఎంపీడీవో కార్యాలయం ప్రహరీ గోడ కూలడంతో స్థానిక జెడ్పిటిసి సభ్యులు కాట్రావత్ మోహన్ నాయక్ స్పందించారు. శనివారం ప్రహరీగోడ కూలిన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. తన జడ్పీ నిధులనుండి నాలుగు లక్షల రూపాయలు ప్రహరీ గోడ నిర్మాణానికై వెచ్చిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రహరీ గోడ శుక్రవారం సాయంత్రం కూలిన సమయంలో ఎంపీడీవో కార్యాలయ అధికారులు, సిబ్బంది అందులోనే ఉన్నారని ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని ఆయన తెలిపారు. ప్రహరీ నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయల ప్రొసీడింగు కూడా ఇవ్వడం జరిగిందని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా జెడ్పిటిసి సభ్యులు మోహన్ నాయక్ తెలిపారు. జడ్పిటిసి మోహన్ నాయక్ వెంట ఎంపీడీవో లక్ష్మీదేవి, ఈ ఓ ఆర్ డి వెంకట్ రాములు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచమల్ల యాదగిరి తదితరులు ఉన్నారు.

## ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షతల పంపిణీ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని ఇందిరా నగర్ కాలనీలో ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షతలు, కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వస్తుందని అక్షతలకు ఎదురొచ్చి హారతులు పడుతున్నారని బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు బాబీ దేవ్ తెలిపారు, రామయ్య మా ఇంటికి వచ్చినట్లు ఆనందం ఉందని భక్తులు వ్యక్తం చేస్తున్నట్లు బాబి దేవ్ పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో వెంకటేష్, దామర్లశేఖర్, శ్రీకాంత్ రెడ్డి, సురేందర్, దామోదర్, ఎల్లగౌడ్, లక్ష్మీనరసింహా, భరత్ కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

## మాదక ద్రవ్యాలు సరఫరా కాకుండా చూడాలి : జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్ :** జిల్లాలో మాదక ద్రవ్యాలు సరఫరా కాకుండా పటిష్టంగా నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అన్నారు. శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల మీద నిఘా పెట్టి జిల్లాలో ఎటువంటి మాదకద్రవ్యాలు సరఫరా కాకుండా చూడాలని, "మాదక ద్రవ్యాలతో మసి వాటిని మానేస్తే జీవితం ఖుషి" అని పోస్టర్ విడుదల చేసి జిల్లాలో ఉన్న పోలీస్ ఆఫీసర్స్ అందరికీ మాదక ద్రవ్యాల అరికట్టడం ఎలా అనే దాని మీద దిశ నిర్దేశం చేయడం జరిగింది .అలాగే మాదక ద్రవ్యాల మీద స్పెషల్ డ్రైవ్ నీ కూడా త్వరలో నిర్వహించ బోతున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## విజయవంతగా ముగిసిన ప్రజాపాలన దరఖాస్తుల ప్రక్రియ

### - కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు కొనగేరి హన్మతు ముదిరాజ్



**నారాయణపేట మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, అభయహస్తం ప్రజాపాలన దరఖాస్తుల ప్రక్రియ నేటితో విజయంతంగా ముగిసిందని పేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు హన్మ%శీ%తు తెలిపారు ముఖ్యంగా 15వ వార్డు కమ్యూనిటీ హాల్ కలల్‌వాడిలో, వార్డులోనీ ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలకోసం దరఖాస్తులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకున్నందుకు, వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమానికి వార్డ్ ప్రజల సందేహాలను, ఇబ్బందులను నివృత్తి చేస్తూ, మరియు దరఖాస్తు ఫారామ్స్ నింపడంలో సహాయం చేసిన కోనంగేరి జనార్ధన్‌కు ప్రత్యేక ధన్యవాదములుతెలియజేయడం జరిగింది. మిగిత కాంగ్రెస్ కార్యకర్తలు కె. శ్రీనివాస్, రమేష్, నారాయణ, చక్రధర్ తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. వార్డు ఆఫీసర్ జ్యోతితో పాటు వారి సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు ధన్యావాదాలు తెలిపారు.

## కలెక్టర్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**అల్లంపూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా నూతన కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన బియ్యం సంతోష్ కుమార్ ను శనివారం రోజు కలెక్టర్ కార్యాలయంలో అల్లంపూర్ కాంగ్రెస్ కార్యకర్తలు శేఖర్ ,ధర్మరాజు, యేసు ,లు కలిసి కలెక్టర్ ను శాలువాతో సన్మానించి బోకెను అందజేశారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్గా బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషకరమని కాంగ్రెస్ యువ నాయకుడు శేఖర్ అన్నారు. జిల్లా కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన బియ్యం సంతోష్ ను ప్రత్యేకంగా వారు అభినందించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను పేద ప్రజల కొరకు ఉద్యమకారులకు రైతులకు అమలు చేయడం జరిగిందని ఉద్యమకారులు కూడా వారిపై కేసులు ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ కాపీ తీసుకొని దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఉద్యమకారులకు సూచించారు. ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు లబ్ధి పొందాలని తెలిపారు.

## రేషన్ బియ్యం ప్రజలకు సక్రమంగా అందజేయాలి : తాసిల్దార్ మంజుల



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అల్లంపూర్ మండల పరిధిలోని ఆయా గ్రామాలలో రేషన్ షాపులకు వచ్చే రేషన్ బియ్యం డీలర్లు లబ్ధిదారులకు సక్రమంగా బియ్యాన్ని అందజేయాలని తాసిల్దార్ మంజుల అన్నారు. శనివారం రోజు మండలంలోని ఉన్న డీలర్ల సమావేశంలో అల్లంపూర్ తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మధ్యలో మాట్లాడుతూ 25 మంది రేషన్ డీలర్లు ఉన్నారని నాలుగు షాపులకు ఇన్చార్జీలు ఉన్నారని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాలలో ఉన్న డీలర్లు తమ రేషన్ షాపులకు వచ్చే రేషన్ బియ్యం ఎలాంటి పక్కదారి పోకుండా ప్రజలకు అందించాల్సిన రేషన్ బియ్యాన్ని తప్పనిసరిగా ప్రజలకు అందించాలని డీలర్లను ఆదేశించారు. ఏ ఒక్క డీలరు ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని అన్నారు. గ్రామాలలో ఏ ఒక్క డీలర్ పై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని తాసిల్దార్ డీలర్లకు సూచించారు. ప్రతినెల సక్రమంగా డీడీలు కట్టాలని డీలర్లను ఆదేశించారు. కొన్ని సందర్భాలలో పేద మధ్యతరగతి ప్రజలు అనుకున్న సమయంలో రేషన్ షాపు నుండి బియ్యంను తీసుకోలేని సందర్భాలలో అట్టి వారిని గుర్తించి రేషన్ డీలర్లు వారికి బియ్యం అందేలా సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్మెంట్ డీటీ, ఆర్ఐ శ్రీవాణి మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు వెంకటేశ్వర్లు నాగరాజు సుబ్రహ్మణ్యం రాణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కోర్టు భవన నిర్మాణానికి కృషి చేస్తా - ఎమ్మెల్యే కసిరెడ్డిని సన్మానించిన న్యాయవాదులు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** నూతనకోర్టు భవన నిర్మాణానికి కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. నూతనంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన కసిరెడ్డి నారాయణరెడ్డి కి పట్టణంలోని కోర్టు ఆవరణలో కల్వకుర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు శాలువా పూలమాలతో ఘనంగా ఎమ్మెల్యేలు సత్కరించారు, కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి నాగరాజులు కోర్టు సమస్యలపై ఎమ్మెల్యేకు మెమోరండం సమర్పించారు. కోర్టు భవనం నిర్మించి 90 సంవత్సరాలు కావస్తుందని, శిథిలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగా ఉందని తెలిపారు, నూతన కోర్టు ఆవశ్యకత గురించి, సీనియర్ న్యాయవాది వి, లక్ష్మణ శర్మ, లక్ష్మీనారాయణ, వెంకటరెడ్డి, కృష్ణయ్య తదితరులు ఎమ్మెల్యేకు వివరించారు, అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి కోర్టు లో ఉన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు, శిథిలావస్థకు చేరిన కోర్టు భవనానికి వర్షాకాలంలో నీరు చేయడంతో ఎంతో విలువైన రికార్డులు పాడైపోయే అవకాశం ఉందని తీవ్ర ఇబ్బందులు తలెత్తేయని, వర్షాకాలం రాకముందే మరమ్మత్తులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు, ఆర్ అండ్ బి అధికారులకు మరమ్మతులకు, నూతన భవన నిర్మాణాలకు అవసరమైన సూచనలు సలహాలు అందించారు, హైకోర్టు ద్వారా నిధులు అందేలా చేసి నూతన భవనం త్వరగా పూర్తి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటానని న్యాయవాదులకు భరోసా ఇచ్చారు, కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, న్యాయవాదులు జి, వెంకట్ గౌడ్, అమరేందర్, జమీల్ అహ్మద్, లక్ష్మణ్ రాజ్, మల్లేపల్లి జగన్, జయంత్, ఏ, రామగోపాల్, ఎస్ మల్లేష్, బీ, మల్లేష్, ఆంజనేయులు, శివకుమార్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలలుగా నిలిచి పోయిన రోడ్ల విస్తరణ పనులు

### - ఇబ్బందుల్లో ప్రజలు, వాహన, దుకాణదారులు. - పనులు ప్రారంభించాలని ఐక్యవేదిక డిమాండ్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** మూడు నెలలుగా వనపర్తి పట్టణంలో నిలిచిపోయిన రోడ్ల విస్తరణ పనుల వలన పట్టణ ప్రజలు,వాహన, దుకాణదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వనపర్తి జిల్లా ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పట్టణంలోని రామాలయం నుంచి పాత బజార్ వరకు ఐక్యవేదిక నాయకులు రోడ్ల విస్తరణ పనుల పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా కష్ట సాధ్యమైన రోడ్ల విస్తరణ పనులు నత్త నడక సాగుతున్నాయన్నారు. ఇటీవల అసెంబ్లీ ఎలక్షన్ కోడ్ వరకు పనులు నడిచాయని, ఎలక్షన్ కోడ్ పూర్తై నెలరోజులు కావస్తున్నా ఎక్కడా రోడ్ల పనులు ముందుకు సాగడం లేదని ఆయన చెప్పారు. ఇదే అలుసుగా తీసుకున్న కొన్ని మతాల దేవాలయాల ప్రహరీలు, వ్యాపారస్తుల షాపులు ముందు నిర్మాణాలు సాగిస్తున్నారని, వెంటనే వాటిని తొలగించి రోడ్డు వెడల్పు పనులు సాఫీగా సాగించాలన్నారు. అధికారుల ముందు చూపు లేక పాలిటెక్నిక్ నుంచి రామాలయం వరకు అక్కడక్కడ షాపుల ముందు తొలగించిన మెట్ల వలన షాపుల యజమానులు నష్టపోయారని ఆయన చెప్పారు. కూల్చివేతలు చేసిన వెంటనే కాలువల నిర్మాణాలు చేయాల్సి ఉండగా, నెలలుగా అలాగే ఉంచితే ప్రజలు, యజమానులు నష్టపోతున్నారని ఆయన వెల్లడించారు. పాలిటెక్నిక్ కాలేజీ నుంచి కొత్త బస్టాండ్ వరకు కుడివైపున (గంజి వైపు) రోడ్డు మధ్య నుంచి 60 ఫీట్లు ప్రభుత్వ స్థలం ఉందని, గతంలో 20 ఫీట్ల స్థలాన్ని వాకబుల్ రోడ్డుగా నిర్ణయించాలన్నా రు.అందువల్ల దాన్ని పరిగణలోకి తీసుకొని రోడ్డు వెడల్పు చేయాలని ఐక్యవేదిక డిమాండ్ చేస్తుందని చెప్పారు. అలాగే పాత యూకో బ్యాంక్ టర్నింగ్ లో విడిచిపెట్టిన రోడ్డును, కన్యకా పరమేశ్వరి టెంపుల్ దగ్గర అసంపూర్తిగా ఉన్న రోడ్డును పూర్తి చేయాలని, రామ టాకీస్ దగ్గర రోడ్డు వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ ప్రధాన కార్యదర్శి షఫీ, శివకుమార్, బాలు, రామకృష్ణ, రమేష్, యుగంధర్, పాండు, షాప్ యజమానులు తదితరులు ఉన్నారు.

## స్త్రీ నిధి సంస్థలో బహుజన ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడిని కలిసిన అసోసియేషన్ నాయకులు



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** స్త్రీనిది సంస్థలో బీసీ, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ స్త్రీ నిధి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు శనివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ కలిసి వినతి పత్రం సమర్పించారు . సంస్థలో కెరీర్ అడ్వాన్స్మెంట్ విషయంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, సిబ్బంది వివక్షను ఎదుర్కొంటున్నారని నిర్ణయాత్మక స్థానాలలో అర్హత ఉన్నప్పటికీ కొన్ని వర్గాల వారికి ప్రాధాన్యత దక్కుతుందని, అదేవిధంగా సంస్థలో పనిచేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారంపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సిబ్బందికి న్యాయం జరిగేలా చూసేందుకు మద్దతు ఇవ్వాలని కోరారు. సానుకూలంగా స్పందించిన బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ప్రభుత్వం దృష్టికి బిసి, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్యలను తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తానని తెలిపినట్లు అసోసియేషన్ నాయకులు తెలిపారు.

## ప్రజా పాలన దరఖాస్తులను ఆన్లైన్ అప్డేట్ కోసం సెంటర్ ఏర్పాటు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని మోడల్ డిగ్రీ కాలేజ్ లో ప్రజా పాలన దరఖాస్తులను ఆన్లైన్ అప్డేట్ చేయడం కోసం సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ అశ్రీత్ కుమార్ తెలిపారు. ఈ సెంటరు పర్యవేక్షణలో భాగంగా ఇప్పటివరకు ఎన్ని ప్రజాపాలన దరఖాస్తులు ఆన్లైన్ చేశారు, ఇంకా ఎన్ని ఆన్లైన్ చేయాల్సి ఉందని అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు, ఆన్లైన్ దరఖాస్తు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.

## ధరణి పెండింగ్ ఫైల్స్ లేకుండా చూడాలి : ఏవో చంద్రశేఖర్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** భూములకు సంబంధించిన ధరణీ పెండింగ్ ఫైల్స్ లేకుండ చూడాలని ఎఓ చంద్రశేఖర్ అన్నారు. శనివారం ఎన్‌ఐసీ వీసీ సమావేశం హాల్లో ఏర్పాటు చేసిన సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయా శాఖలలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ముఖ్యంగా ఆయా శాఖలలో రిజిస్టర్లు సక్రమంగా ఉండాలని ఆదేశాలు జారి చేశారు. సమయపాలన పాటించాలని ఆదేశాలు జారి చేశారు. జాప్యం లేకుండ రోజువారి రిపోర్ట్స్ తయారు చేయాలన్నారు. అనంతరం ఎన్‌ఐసీ కేంద్రం ను పరిశీలించారు. హర్షద్ తో మాట్లాడుతూ లేబరేటరీ సమస్యలు లేకుండ చూడాలన్నారు. సమస్యలు లేకుండ సరైన రికార్డు లు రూపొందించాలని చెప్పారు. నైట్ డ్యూటీ చేసే వారు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎప్%డ%హెచ్ సూపరింటెండెంట్ కార్తీక్, సీ సెక్షన్ సూపరింటెండెంట్ జాకీర్ ఆలీ తదితరులు ఉన్నారు.

## ఉన్నత చదువుల కోసం మిత్ర ఫౌండేషన్ చేయుత



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్ కి చెందిన పాపిశెట్టి విజయ్ కుమార్ కి తన కూతురు ఉన్నత చదువుల కోసం శనివారం మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా మిత్ర ఫౌండేషన్ అధ్యక్షుడు కుడుముల చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డు కాకూడదనే ఉద్దేశంతో విద్యార్థులకు తమ ఫౌండేషన్ ద్వారా చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు, ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న నిరుపేదలను మిత్ర ఫౌండేషన్ ద్వారా ఆదుకుంటున్నట్లు చంద్రకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయులు విద్యార్థులపై శ్రద్ధ వహించాలి



**కృష్ణ మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి మెరుగైన విద్యను అందించాలని మండల నోడల్ అధికారి నిజాముద్దీన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సమావేశంలో ఉపాధ్యాయులకు బోధన పరమైన పలు సూచనలు సలహాలు, ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్, జాలీ ఫోనిక్స్, గ్రంధాలయం నిర్వహణ పిరియాడ్, గణిత ప్రశ్నపత్రాల తయారీ అంశాలను సమీక్షించి అవసరమైన సలహాలు సూచించారు. ఇంగ్లీష్ సబ్జెక్టు రీడింగ్ ప్రాసెస్ మీద డెమో నిర్వహించారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయులు సమయపాలన పాటించి నిబద్ధతతో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సి.నాగరాజు, శంకర్, డిఆర్పి నరేందర్,ఆర్పి డి.శేఖర్, నల్లే శివరాజ్, నరేష్, రాధరాణి, ప్రతిభ, సిఆర్పి అమీన్ రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

## ముగిసిన ప్రజాపాలన కార్యక్రమం దరఖాస్తుల స్వీకరణ



**నవాబ్‌పేట మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారంటీలు అయిన మహాలక్ష్మి ,రైతు భరోసా, గృహ జ్యోతి, అభయ హస్తం, యువత చేయూత హామీల అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు గత ఎనిమిది రోజుల పాటు తీసుకుంటున్న దరఖాస్తుల కార్యక్రమం శనివారం తో ముగిసింది.దరఖాస్తులను ఆన్లైన్లో సురక్షితంగా పొందుపరచి డాటా ఎంట్రీ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది అని ప్రత్యేక అధికారులు తహశీల్దార్ మల్లికార్జున రావు యంపీడీఓ శ్రీలత వ్యవసాయ అధికారులు కృష్ణ కిషోర్ యంపీఓ భద్రు నాయక్ లు తెలిపారు.

# రైతులు పచ్చగా ఉంటే కాంగ్రెస్ పార్టీకి ఇష్టముండదా.!?

- పార్టీలు మారితే ప్రాంత ప్రయోజనాలు మారవ్
- లక్ష ఎకరాలకు సాగునీరు తెచ్చిన అపరభగీరతుడు నిరంజన్ రెడ్డి
- తెలంగాణకే తలమానికం పాలమూరురంగారెడ్డి, ఏదుల రిజర్వాయర్లు



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** రైతులు పచ్చగా ఉంటే కాంగ్రెస్ పార్టీ కి నచ్చదని వనపర్తి మునిసిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైఎస్ చైర్మన్ వాకిటి శ్రీదర్ లు అన్నారు. 7టి ఎం సీల నీటీ సామర్థ్యం గల ఏదుల రిజర్వాయర్ తాగు నీటి కోసం నిర్మించారని,డబ్బుల కోసం కాదన్నారు. వనపర్తి నెత్తిన నీటీ కుండలాంటిది ఏదుల రిజర్వాయర్ అని వారన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల 12.50 లక్షల ఎకరాలకు సాగు నీటి కోసం సంకల్పించిందని ఇప్పటి మంత్రి జూపల్లి కృష్ణారావు అప్పుడు మంత్రిగా ఉన్నాడని వారు గుర్తు చేశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల అనవసరం అయితే అప్పట్లో జూపల్లి ఎందుకు వ్యతిరేకించలేదని వారు ప్రశ్నించారు. ప్రాజెక్టు కు నీరిచ్చే నార్లాపూర్ వద్ద కూడా అంతగా ఆయకట్టు లేదన్నారు. అయినా నార్లాపూర్, ఏదుల, వట్టెం, కరివెన, ఉదండాపూర్ ప్రాజెక్టులు దశలవారీగా ముందుకు సాగుతున్నాయన్నారు. ఏదుల రిజర్వాయర్ ప్రతిపాదనల్లోనే వనపర్తికి నీళ్లు తీసుకునేందుకు అనుకూలంగా ఓ టి (ఆఫ్ టెక్ స్ట్రక్చర్ , తూం) ఉందన్నారు. వనపర్తి నియోజకవర్గంలోని డీ8, ఇతర అన్ని అవసరాలకు అనుగుణంగా నీళ్లు తీసుకునే విధంగా అప్పటి ప్రభుత్వం నిర్ణయించిందని వారు చెప్పారు. ఏడు టీఎంసీల నీళ్లు ఏదుల రిజర్వాయర్ లో ఉండడం వలన చుట్టూ 20 కిలోమీటర్ల మెర భూగర్భజలాలు పెరుగుతాయని వారు వెల్లడించారు. నిత్యం నిందారోపణలు వేయడమే కార్యక్రమంగా పెట్టుకుంటే అభాసుపాలయ్యేది నువ్వేనని ఎమ్మెల్యే ను వారు విమర్శించారు. ఈ సమావేశంలో బీఆర్ ఎస్ కౌన్సిలర్లు బండారుకృష్ణ, పాకనాటికృష్ణ, కంచె రవి, సమధ్, నాయకులు కోళ్ల. వెంకటేష్, జాత్రు నాయక్, నందిమల్లఅశోక్, తిరుమల్, ఎల్ఐసీ కృష్ణ, శరవంద, స్టార్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లంపూర్ చౌరస్తాకు బస్సును ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** గత కొన్ని నెలలుగా అల్లంపూర్ నుండి అల్లంపూర్ చౌరస్తా వరకు ఆర్టీసీ బస్సులు లేక ప్రజలు విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నడంతో శనివారం రోజు కాంగ్రెస్ పార్టీ జడ్పిటిసి శంషాద్ ఇస్మాయిల్, ఎంపీపీ గోకారి బేగం ,ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు అల్లంపూర్ బస్టాండ్ లోని గద్వాల ఆర్టీసీ డిపో బస్సును ప్రారంభించారు. అల్లంపూర్ నుండి అల్లంపూర్ చౌరస్తా వరకు బస్సు ప్రారంభం కావడంతో కాంగ్రెస్ కార్యకర్తలు అల్లంపూర్ ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కు ,జడ్పిటిసి శంషాద్ ఇస్మాయిల్ ,ఎంపీపీ బేగం గోకరికి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గద్వాల ఆర్టీసీ డిపో మేనేజర్ మేడంకు కాంగ్రెస్ ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ డిపో మేనేజర్ తో మాట్లాడి అల్లంపూర్ నుండి అల్లంపూర్ చౌరస్తాకు బస్సును వేయించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రజలకు ఉన్న రవాణా కష్టాలను తీర్చడంతో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని బస్సును వేయించడం చాలా ఆనందకరమని అన్నారు . అలాగే అల్లంపూర్ నుండి కాసాపురం తాండ్రపాడు కర్నూల్ కు మరో బస్సును వేయించి ఈ గ్రామాల ప్రజలకు కూడా రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు కలవకుండా బస్సును వేయించిన సంపత్ కుమార్ కు ఆ గ్రామాల ప్రజలు ,అల్లంపూర్ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇకమీదట అల్లంపూర్ నుండి అల్లంపూర్ చౌరస్తా వరకు మహిళలు ఉచితంగా బస్సులో ప్రయాణించవచ్చని అలాగే వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగరీత్యా విధులు నిర్వహించే ఉద్యోగస్తులు చదువుకోవడానికి వెళ్లే విద్యార్థులు సామాన్య ప్రజలు వివిధ దూర ప్రాంతాల నుంచి ఆలయాలకు వచ్చే భక్తులు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా బస్సును నడిపించడం చాలా శుభప్రదం అని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు రమేష్ నాయుడు, రాధాకృష్ణ ,రవి ప్రకాష్,ఈశ్వరయ్య, డ్రమ్స్ బాబు, మధుబాబు, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, ఆర్టీసీ డ్రైవర్ వెంకటేశ్వర్లు కండక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్య సదస్సులో పాల్గొన్న డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధమైన దోమకొండ సంస్థానం ఆధ్వర్యంలో " తెలుగు సాహిత్య అభ్యున్నతికి తెలంగాణ సంస్థానాల వారి సేవ " అనే అంశంపై నిర్వహించిన సాహిత్య సదస్సులో జిల్లాకు చెందిన ప్రముఖ పరిశోధకులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు. శనివారం నిజామాబాద్ జిల్లా దోమకొండ సంస్థానంలో జరిగిన ఈ సాహిత్య సదస్సులో శ్రీకాంత్ " లోకాయపల్లి సంస్థానం – సాహిత్య సేవ " అనే అంశంపై పత్రసమర్పణ చేశారు. ఈ సంస్థానంలో వెలిసిన పండితుల గురించి ప్రసంగించారు. అనంతరం శ్రీకాంత్ ను దోమకొండ సంస్థానధీశులు అనిల్ కామినేని తదితరులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సంస్థానాధీశులు, తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య తంగెడ కిషన్ రావు, శ్రీకంచి చంద్రశేఖర సరస్వతి విశ్వ మహా విద్యాలయం ఉపకులపతి ఆచార్య ఎన్. జయరామిరెడ్డి, ప్రముఖ పరిశోధకులు వైద్యం వేంకటేశ్వరాచార్యులు, డాక్టర్ ఏనుగు నరసింహా రెడ్డి, చరిత్ర పరిశోధకులు ఈమని శివనాగిరెడ్డి, తెలంగాణ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆచార్యులు సిహెచ్. లక్ష్మణ చక్రవర్తి, దోమకొండ సంస్థాన ట్రస్టు సభ్యులు బాబ్జీ జాలాది తదితరులు పాల్గొన్నారు.

## తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

### - జిల్లా కలెక్టర్ తేజస్సు నంద్ లాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూచించారు. 2024 స్పెషల్ సమ్మరీ రివిజన్ పై శనివారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ సిద్ధం చేసిన ముసాయిదా ఓటర్ జాబితాను ఈరోజు ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. జాబితాను రాజకీయ పార్టీలకు, అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఉంచడం జరుగుతుంది అన్నారు. ఓటర్ జాబితాలో ఓటర్లు, తమ పేర్లను పరిశీలించుకుని ఏమైనా తప్పులు ఉంటే సరిదిద్దుకోడానికి అవకాశం ఉంటుందన్నారు. ఫిబ్రవరి 8వ తేదీన తుది జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ముసాయిదా జాబితాలో తప్పులు గుర్తిస్తే చేయాల్సిన మార్పులను జనవరి 22వ తేదీ నుంచి ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందన్నారు. వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి మార్పులు సవరించి ఫిబ్రవరి 8న తుది జాబితా ప్రచురించడం జరుగుతుందన్నారు. ఈ మధ్య కాలంలోనే ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోని వాళ్లకు ప్రత్యేక క్యాంపెయిన్ ఏర్పాటుచేసి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. మరణించిన వారి పేర్లను లేదా ఈ ప్రాంతం నుండి శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్ళిన వారిని గుర్తించి ఫారం 7 ద్వారా పరిశీలన చేసి తగిన ఆధారాలతో పేర్లను జాబితా నుండి తొలగించడం జరుగుతుందని తెలియజేశారు. మరణించిన వారి ధ్రువీకరణ పత్రము లేని పక్షంలో స్థానిక సంస్థల కార్యాలయ రిజిస్టర్లలో నమోదు అయిన జనన మరణాలను వివరాలను పరిగణలోకి తీసుకొని పూర్తి విచారణ అనంతరం పేర్లను తొలగించడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలు స్వయంగా తమ బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకావాలని సూచించారు. కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు లేదా పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పు వంటివి ఉంటే ప్రతిపాదనలు ఇవ్వాలని రాజకీయ పార్టీంప్రతినిధులను కోరారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రస్తుతం ఉన్న బి.ఎల్.ఒల పనితీరును సమీక్షించాలని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్. తిరుపతి రావు, రాజకీయ పార్టీల నుంచి సిపిఎం తరపున పరమేశ్వర చారి, బిజెపి తరపున దాసోజు శ్రవణ్, ఐఎన్‌సి తరపున త్రినాథ్, బిఆర్ఎస్ తరపున సయ్యద్ జమీల్, టిడిపి తరపున బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మాజీ మంత్రి చిన్నారెడ్డి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం బుద్ధారం గ్రామానికి చెందిన మిట్ట గడప రాములు కుటుంబానికి మాజీ మంత్రి ఏఐసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు గ్రామానికి చెందిన మిట్టగడప సీతమ్మ అనారోగ్య కారణాలతో మృతి చెందడంతో ఈ విషయాన్ని మాజీ మంత్రి డాక్టర్ జి చిన్నారెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి రూపాయలను పంపించారు దీంతో కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ కొంకీ వెంకటేష్ సీనియర్ నాయకులు ఏం రాములు ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎల్లయ్య గ్రామ అధ్యక్షులు చంద్రయ్య కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాచాల ఎల్లగాడు పీకే నాయక్ రవి దేవేందర్ నరేందర్ నాగరాజు డ్రైవర్ లక్ష్మయ్య సత్యనారాయణ చిన్నయ్య ప్రసాద్ రమేష్ రామస్వామి తదితరులున్నారు.

## మిడ్జిల్ వాసికి డాక్టరేట్




**జడ్చర్ల మేజర్ న్యూస్:** మిడ్జిల్ మండలం వల్లబురావుపల్లీ గ్రామానికి చెందిన కొత్త వెంకటరమణ పాలిమర్ శాస్త్రంలో డాక్టరేట్ అందుకున్నారు. నాదర్గుల్ లోని "మాటూరి వెంకట సుబ్బారావు ఇంజనీరింగ్" కాలేజ్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా భౌతిక శాస్త్ర విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఆయన పాలిమర్ శాస్త్రం (భౌతికశాస్త్రం)లో డా.ఎం.చంద్రశేఖర్ రిటైర్డ్ రెక్టార్ (గైడ్), డా.వి.మధుసూదనా రెడ్డి (కోగైడ్) ఆధ్వర్యంలో పరిశోధన చేశారు. ఇదిలా ఉండగా జవహర్లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం 12వస్నాతకోత్సవం సందర్భంగా గవర్నర్ తమిళసై సౌందర రాజన్, ఇస్రో చైర్మన్ డా. శ్రీధర పనిక్కర్ సోమనాథ్ చేతుల మీదుగా ఆయన పీహెచ్డీ పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా వెంకట రమణ మాట్లాడుతూ నా పరిశోధన నా తల్లిదండ్రులకు అంకితం చేస్తున్నాని తెలిపారు.

## ఉప సర్పంచ్ భర్త దామోదర్ ఆత్మహత్యాయత్నం



**నవాబ్ పేట** మండలం పరిధిలోని దేపల్లి గ్రామ ఉప సర్పంచ్ యశోద భర్త దామోదర్ ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన నవాబ్ పేట మండలంలో తీవ్ర చర్చనీయాంశమైంది. గల కారణాలు తాను గ్రామంలో చేసిన అభివృద్ధి పనుల బిల్లును రానీయకుండా కొందరు నాయకులు అధికారులు ఆపారని సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన దామోదర్. బిలులు రాలేదు అని ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడా లేక మరేదైనా కారణం ఏమిటని సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## భార్యతో గొడవ పడి వ్యక్తి ఆత్మహత్య

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** భార్యతో గొడవ పడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన రుద్రారం గ్రామంలో చోటు చేసుకుంది.సంఘటన వివరాలు ఏఎస్సై ఆనంద్ తెలిపిన వివరాల మేరకు రుద్రారం గ్రామానికి చెందిన ఇప్ప యాదయ్య (46) తన భార్య అరుణ తో గొడవ పడి శుక్రవారం సాయంత్రం తన పొలంలో ఉన్న మామిడి చెట్టుకు చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.అతని తల్లి ఇప్ప యాదమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది.తన కొడుకు మృతి పై ఎలాంటి అనుమానం లేదు అని ఫిర్యాదు లో తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యేని కలిసిన కాంగ్రెస్ నాయకులు



**అలంపూర్ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ను అల్లంపూర్ కాంగ్రెస్ నాయకులు మహేష్ గౌడ్ రవి ప్రకాష్ లు కలిశారు. శనివారం రోజు శాంతినగర్ లోని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో కలిసి మాజీ ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ మాట్లాడుతూ అధికారంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని కార్యకర్తలు అధైర్య పడకుండా ఉండాలని అన్నారు. కార్యకర్తలు మనోధైర్యంతో ఎమ్మెల్యే ఎన్నికలలో ముందుండి నడిచారని ప్రతి కార్యకర్త ఒక సైనికు నెల పని చేశారని ఆయన ఎవరు అదే పడకుండా ముందుకు కొనసాగాలని అన్నారు. కార్యకర్తలకు అండదండలుగా నేనుంటానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలోని ఏ ఒక్క కార్యకర్త కు అన్యాయం జరగకుండా చూసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కొత్తపల్లి ప్రమాద సంఘటనలో డిమాండ్ చేయడం కాదు...!

### - అధికారం లేనప్పుడు ఒక విదంగా ఉన్నప్పుడు ఒక విదంగా కాదు చేతల్లో చూపించాలి
### - ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మృతుల కుటుంబాలకు 25 ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి
### - బాలనగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్



**బాలానగర్ మేజర్న్యూస్:** అనిరుద్ రెడ్డి ఎమ్మెల్యే గతంలో జడ్చర్ల మండలం కొత్తపల్లి ప్రమాద ఘటనలో మృతుల కుటుంబాలకు 25 లక్షల ఎక్స్ గ్రేసీయా అందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారో అదే విధంగా శుక్రవారం బాలానగర్ మండల కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు కూడ 25 లక్షల ఎక్స్రేషియా ప్రకటించి మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని బాలానగర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు వైస్ ఎంపీపీ వెంకట చారి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు శనివారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి వెంటనే మృతుల కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సహాయం అందించాలనీ గతంలో జడ్చర్ల మండలం కొత్తపల్లి లో జరిగిన ప్రమాద సంఘటనలో ప్రస్తుత ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి బాధితులకు 25 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారనీ ? డిమాండ్ చేయడం కాదు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వములో మీరు ఎమ్మెల్యే ఉన్నారు కాబట్టి బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా సాయం అందె విధంగా చూడాలని తెలిపారు అప్పటి మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రివర్యులు లక్ష్మారెడ్డి కొత్తపల్లి ప్రమాద ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం తరపున 13 లక్షల రూపాయలను ఇప్పించడం జరిగింది కానీ ఇవాళ అనిరుద్ రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించి 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందించి ప్రభుత్వం తరపున ఎటువంటి హామీ ఇవ్వకుండా అక్కడ నుంచి వెళ్లిపోవడం చాలా బాధాకరం ఆ రోజు ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి బాధితులకు న్యాయం చేయాలని ఎలా డిమాండ్ చేశారో ఈరోజు మేము బీఆర్ఎస్ పార్టీ తరుపున ప్రస్తుత ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి వెంటనే బాధితులకు 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం తరపున అందించాలని కోరుతున్నాము కానీ బాధిత కుటుంబాలకు ఎలాంటి హామీ ఇవ్వకుండా వెళ్లిపోవడం చాలా విడ్డురంగా ఉందని కావున తక్షణమే స్థానిక ఎమ్మెల్యే బాధిత కుటుంబాలను ఆదుకొని న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి మాజీ సర్పంచులు ఆచారి, శ్రీనివాస్ యాదవ్, పార్టీ టౌన్ అధ్యక్షులు రవి కుమార్, మాజీ ఏఎంసి డైరెక్టర్ సుధాకర్, శీను, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల డేటా ఎంట్రీ వేగంగా పూర్తి చేయాలి

### - డేటా ఎంట్రీ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ బిఎమ్ సంతోష్




**గద్వాల మేజర్ న్యూస్:** ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీలకు ఆఖరి రోజు చేపట్టిన దరఖాస్తుల స్వీకరణ, డేటా ఎంట్రీ కేంద్రాన్ని పరిశీలించి, దరఖాస్తుల డేటా ఎంట్రీ వేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ బిఎమ్ సంతోష్ అధికారులకు ఆదేశించారు. శనివారం జిల్లాలోని ధరూర్ మండలం పార్చర్ల గ్రామ పంచాయితిలోఏర్పాటు చేసిన ప్రజాపాలనలో అభయహస్తం దరఖాస్తు స్వీకరణలో పాల్గొని పరిశీలించారు. ఈ సదర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామస్తులు ఇచ్చే దరకాస్తు లను పూర్తి గా వెరిఫై చేసి తీసుకోవాలని అన్నారు. గ్రామం లో రేషన్ కార్డులు, కుటుంబాల గురించి ఎంపీడిఓని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామం లో మొత్తం 548 రేషన్ కార్డుదారులు, 484 కుటుంబాలు ఉన్నాయని ఎంపీడీఓ తెలిపారు. ఇప్పటి వరకు గ్రామం లో లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో 50 శాతం వరకు దరఖాస్తులు అందాయని మండల అధికారులు తెలిపారు. దరఖాస్తు ఫారాలు అందరికీ ఇచ్చారా, వృద్దులు, మహిళలు, వికలాంగులకు ప్రత్యేక కౌంటర్లు ద్వారా దరకాస్తులు స్వీకరించగా వాటిని పరిశీలించారు. అనంతరం ధరూర్ మండలంలో ఎం పి డి ఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తుల డిజిటలైజేషన్ ను పరిశీలించారు. మండలం లో మొత్తం 7 డేటా ఎంట్రీ కేంద్రాలు ఏర్పాటు చేసామని ఎంపిడిఓ తెలుపగా , డేటా ఎంట్రీ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. మొత్తం 10 వేల దరఖాస్తులలో, ప్రతి రోజు 1000 దరఖాస్తుల వరకు డేటా ఎంట్రీ చేపట్టాలని కలెక్టర్ ఆపరేటర్లకు ఆదేశించారు. ఒక్కో సెంటర్ లో ఒక ఆపరేటర్ కనీసం వెయ్యి దరఖాస్తుల వరకు ఎంట్రీ చేయాలన్నారు. డేటా ఎంట్రీ కేంద్రాలలో, విద్యుత్, ఇంటర్నెట్ కంప్యూటర్ సౌకర్యాలు ఉండేలా చూడాలని ఎంపిడిఓకు ఆదేశించారు. ప్రతి గ్రామ, మండల సిబ్బంది అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం జిల్లాలో నేటితో ముగియనుందని అన్నారు. ప్రజాపాలన దరఖాస్తుల డేటా ఎంట్రీని ఈ నెల 17 లోపు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాస్, స్పెషల్ ఆఫీసర్ రమేష్ బాబు, ఎంపీడీఓ జబ్బార్, దరిషెల్లీ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెంచు పెంటలకు చేరిన అయోధ్య అక్షింతలు

### - గడపగడపకు అయోధ్యలో పూజింపబడిన అక్షింతలు - మండల బిజెపి పార్టీ అధ్యక్షులు సలేశ్వరం



**లింగాల, మేజర్ న్యూస్:** శ్రీరామ జన్మభూమి అయోధ్యలో బాలరాముడి మందిరంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పూజలో నిర్వహించిన అక్షంతలు లోక కళ్యాణార్థం దేశవ్యాప్తంగా పంచేందుకు శ్రీకారం చుట్టారని అందులో భాగంగానే ప్రతి గ్రామంతో పాటు నల్లమల అటవీ ప్రాంతంలోని చెంచు పెంటలలో సైతం వితరణ చేస్తున్నట్లు మండల బిజెపి పార్టీ అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం తెలిపారు. శనివారం అయోధ్య రామ మందిరం నుండి వచ్చిన అక్షింతలకు చెంచు గిరిజనులు నివసించే శ్రీరంగాపురం, ఎర్రపెంట లలో చెంచులు సాంప్రదాయ ప్రకారంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాముడి జన్మస్థానమైన అయోధ్యలో ప్రపంచంలోనే అత్యంత సుందరమైన అద్భుతమైన కళాత్మకంగా నిర్మించిన ఆలయంలో జనవరి 23న బాల రాముడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించి ఈ మందిరంలో సామాన్య భక్తుల దర్శనానికి అనుమతించనున్నట్టు తెలిపారు. అయోధ్య లో ఆలయ నిర్మాణ ప్రారంభం నుంచి దేశంలోప్రతి ఒక్కరిని ఈ క్రతువులో భాగం చేస్తున్నారని దేశం నలుమూలల నుంచి శ్రీరామ పేరుతో చేరిన ఇటుకలను ఆలయ నిర్మాణానికి ఉపయోగించగా ఇప్పుడు అక్కడ పూజలు నిర్వహించిన అక్షింతలు దేశవ్యాప్తంగా పంచుతున్నారని తెలిపారు పసుపు నెయ్యి పూసిన అక్షింతలతో రాముడికి పూజ చేయడం జరిగిందని అట్టి విశిష్టమైన అక్షింతలు ప్రతి ఇంటికి చేరే విధంగా పార్టీలకతీతంగా కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. స్థానికంగా అక్షింతలు తయారుచేసి అయోధ్య నుండి వచ్చిన అక్షింతలకు వాటిలో కలిపి ప్రతి గడపకు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. జనవరి 23న అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతున్నందున ఆరోజు పండుగ చేసుకుంటూ ప్రతి ఇంట్లో 5 దీపాలను వెలిగించి భక్తితో పూజలు చేసుకోవాలని వెల్లడించారు ఈ కార్యక్రమంలో సన్నయ్య ,గణేష్ బంగారి ,మల్లేష్ ,జంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కాలిపోయిన విద్యుత్ మీటర్ల చార్జీలను రద్దు చేయాలి

### - విద్యుత్ ఏఈకి వినతి పత్రం, సీపీఎం జిల్లా నాయకులు జికె ఈదన్న



**ఉండవెల్లి మేజర్ న్యూస్:** మండలంలోని లింగన్వాయ్ గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ వీధి నందు గత నెలలో 20 విద్యుత్ సర్వీస్ మీటర్లు కాలిపోవడంతో అధికారుల స్పందించి ఉచితంగా మీటర్లు అందిస్తామని అంటూనే ఇప్పుడు సర్వీస్ మీటర్ల చార్జీలు కట్టాలంటూ బిల్లులు వేయడం జరిగింది. ఇట్టి విషయాన్ని ఏ ఈ దృష్టికి తీసుకెళ్లగా పై స్థాయి అధికారులకు తెలియజేసి తగు నిర్ణయం తీసుకుని బిల్లులు తగ్గించేందుకు ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జీకే .ఈదన్న , సాయన్న, రాజు, రాముడు ,వెంకటేశ్వరులు తదితరులు, పాల్గొన్నారు.

## ఇంటింటికీ 'అయోధ్య' రాముడి అక్షింతలు



**ఉండవెల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కంచు పాడు గ్రామంలో శనివారం శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర కమిటీ ఆధ్వర్యంలో ఇంటిం టికి అయోధ్య రామున్ని అక్షింతలను పంపిణీ చేశారు. వందల సంవత్సరాల నిరీక్షణ అనంతరం అయోధ్యలో భవ్య శ్రీరామమందిర నిర్మాణం జరుగుతోందని, జనవరి 22న జరిగే బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం యావత్ హిందూసమాజానికి గొప్ప పర్వదినమని కంచుపాడు గ్రామ భక్తులు అన్నారు. ఇంటింటికీ 'అయోధ్య' అక్షింతలు చెన కేశవ ఆలయం నుండి ర్యాలీగా గ్రామ ప్రజలకు అక్షింతలను తీసుకెళ్తున్న భక్తులు అక్షింతలతో ఊరేగింపు, ఆలయాల్లో పూజలు చేపించిన అనంతరం బీజేపీ నాయకులు, గ్రామప్రజలకు వితరణ చేశారు. మేళతాళాలతో అక్షింతలను తరలించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కంచుపాడు గ్రామస్తులు తదితరులు, పాల్గొన్నారు.



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్:** మహమ్మ దాబాద్ మండల కేంద్రం లో గాధిర్యాల్ గ్రామంలో ఇం టింటికి అయోధ్య శ్రీరామ మం దిర పూజిత అక్షిం తల, వీరాంజనే య స్వామి ఆలయం నుండి పూర వీధుల అయోధ్యలో బాల రామచంద్రమూర్తి స్వామి వారి పాదాల దగ్గర పూజలందుకున్న ఆశీర్వాద అక్షింతలు పంచే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ,ఉప సర్పంచ్ రామకృష్ణ. గోవిందు కృష్ణయ్య .వై బుడ్డయ్య . ఎం సురేష్. సిహెచ్ శ్రీనివాసులు. జి అంజిలయ్య. జి శ్రీనివాసులు.శ్రీను. జి ప్రసాద. కనకయ్య. జి కేశవులు. ఆనంద్. కృష్ణ. వీరాంజనేయ స్వామి భజన మండలి సభ్యులు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు శ్రీరామ భక్తులు పాల్గొన్నారు.

**గండీడ్ మేజర్ న్యూస్:** శనివారం గండీడ్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో



గ్రామ పెద్దలు భజన మండలి భక్తులు యువకులు భక్తిశ్రద్ధలతో వైభవంగా అయోధ్య నుంచి విచ్చేసిన శ్రీ రాములవారి అక్షింతలు గడపగడపకు పంపిణీ చేయడం జరిగింది ఈ అక్షింతలను ఈ నెల 22వ తేదీ అయోధ్యలో శ్రీ బాలరాముని ప్రాణ ప్రతిష్ట తర్వాత వినియోగించాలని తెలియజేశారు. రెడ్డిపల్లి గ్రామం లో శ్రీ రామ జయ రామ జయ జయ రామ అని నినాదాలతో గడపగడపకు వెళ్లి శ్రీరాముని అక్షింతలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని కుటుంబాలు ఎంతో భక్తిశ్రద్ధలతో శ్రీరాముని అక్షింతలను పూజించి తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో. గ్రామ సర్పంచ్ నరసింహ రెడ్డి, గాజుల మల్లప్ప, స్వయం ప్రకాష్,సుధాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రాజేందర్ రెడ్డి,ప్రదీప్ రెడ్డి,మైపాల్ రెడ్డి,మోహన్ రెడ్డి, గాజుల అంజిలయ్య, కృష్ణయ్య,గాజుల కృష్ణయ్య. వెంకట్ రాములు,తిమ్మన్న, చాపలి వెంకటయ్య,బంటు చేన్నప్ప,చాపలి అంజిలయ్య, గాజుల బాలప్ప,పిట్ల అంజిలయ్య,పిట్ల శ్రీనివాస్,పల్లె శ్రీనివాస్ రెడ్డి,గాజుల గోపాల్,జోగు చెన్నయ్య,గాజుల కేశవులు,పిట్ల నారాయణ, జోగు రాములు,బుర్రి రాములు. బోయిని కృష్ణయ్య, భజన మండలి భక్తులు,గ్రామ యువకులు పాల్గొన్నారు.

**అచ్చంపేట అర్బన్ మేజర్న్యూస్:** అయో ధ్య నుండి వచ్చిన పవిత్రమైన రాముల వారి అక్షింతలను ఇంటింటికి పంచే కార్యక్రమానికి అద్భుతమైన స్పందన వస్తుందని మండికారి బాలాజీ తెలిపారు. శ్రీరాముడి తారక మంత్రం అయిన శ్రీరామ జయరామ జయ జయ రామ అని పటిస్తూ అక్షింతలను అందజేస్తున్నామని బస్తీలో ఏ ఇంటికి వెళ్లినా మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్నారని తెలిపారు. ఎటు చూసినా భక్తిపూరితమైన వాతావరణం నెలకొందని బాలాజీ అన్నారు. కార్యక్రమంలో అంజనీమాత సేవాసమితి అధ్యక్షులు రాజపుత్ర సునీతా బాయి, ప్రధాన కార్య దర్శి దాసపత్రి శకుంతల, కోశాధికారి ఓబులశెట్టి హేమలత, ఉపాధ్యక్షులు శివ్వా కృష్ణవేణి, మండికారి భారతి, అయ్యప్పస్వామి గురుస్వాములు మండికారి జా%శీ%గీర్ జీ ,బీసం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన ప్రజా పాలన కార్యక్రమం దరఖాస్తుల స్వీకరణ : తాహాసిల్దార్ ఎల్లయ్య



**కౌకుంట్ల మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీలు అయినా మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, చేయూత,యువత, ఇందిరమ్మ పథకాలు హామీల అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం చెప్పిన షెడ్యూల్ ప్రకారం 28- 12- 2023 నుండి 6- 1- 2024 వరకు అనగా గత 8 రోజులపాటు తీసుకుంటున్న దరఖాస్తుల కార్యక్రమం శనివారంతో ముగిసింది. కౌకుంట్ల మండల కేంద్రంలోని దరఖాస్తుల వివరాలు ప్రజా పాలన అప్లికేషన్లు మొత్తం 5,696 కాగా , జనరల్ అప్లికేషన్ రేషన్ కార్డు కొరకు 1719 దరఖాస్తులు చేసకున్నారు .వివరాలు ఇలా కౌకుంట్ల దరఖాస్తులు మొత్తం 1206 కుటుంబ అప్లికేషన్లు చేసుకోగా, జనరల్ రేషన్ కార్డు కొరకు 324 దరఖాస్తు చేసుకున్నారు. అదేవిధంగా అప్పంపల్లి గ్రామంలో 712 అప్లికేషన్లు , జనరల్ అప్లికేషన్ 123 దరఖాస్తు, ఇస్రంపల్లి గ్రామంలో 332 అప్లికేషన్లు, జనరల్ 127 దరఖాస్తు,తిరుమలాపూర్ గ్రామంలో ప్రజా పాలన అప్లికేషన్లు 499 జనరల్ 113, పేరూరు గ్రామంలో ప్రజా పాలన దరఖాస్తులు 579, జనరల్ 204, పుట్టపల్లి గ్రామంలో 269 ప్రజాపాలన దరఖాస్తులు, జనరల్ అప్లికేషన్ 50, రేకులంపల్లి గ్రామంలో ప్రజా పాలన దరఖాస్తులు 338, జనరల్ అప్లికేషన్ 128, దాసర్ పల్లి గ్రామంలో ప్రజా పాలన అప్లికేషన్ 361 జనరల్ అప్లికేషన్ 134, వెంకటగిరి గ్రామంలో ప్రజా పాలన అప్లికేషన్లు 296, జనరల్ అప్లికేషన్ 101, రాజోలి గ్రామంలో ప్రజా పాలన అప్లికేషన్ 131 ,జనరల్ 49, వెంకంపల్లి గ్రామంలో ప్రజా పాలన అప్లికేషన్ 148 జనరల్ 83, ముచ్చింతల గ్రామంలో ప్రజా పాలన అప్లికేషన్లు 825 జనరల్ అప్లికేషన్లు 283, దరఖాస్తులు చేసుకున్నారని తాసిల్దార్ ఎల్లయ్య తెలిపారు. ఈ దరఖాస్తులను ఆన్ లైన్ లో సురక్షితంగా పొందుపరిచి, డాటా ఎంట్రీ చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని కౌకుంట్ల మండల తాసిల్దార్ ఎల్లయ్య తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో తాసిల్దార్ సిబ్బంది, వార్డ్ నెంబర్ రవీందర్ రెడ్డి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు



**గద్వాల మేజర్ న్యూస్:** నూతనంగా గద్వాల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన బిఎం సంతోష్ ను బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అసెంబ్లీఓటర్‌లిస్ట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రాజాగోపాల్ ,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దాస్, బిజెపి సీనియర్ నాయకులు రజక నరసింహ, డబ్బి లేటి నరసింహ, బీరేల్లి ఓంకార్ తదితరులు ఉన్నారు.

## కొత్త్ర గ్రామంలో అర్ధరాత్రి దొంగల బీభత్సం

- **తాళం వేసిన 16 ఇండ్లలో చోరీ, మరో ఇంటిలో ప్రయత్నం**
- **4 లక్షల పైగా నగదు, 8 తూలాల బంగారం, వెండి వస్తువులు అపహరింత**
- **నమూనాల సేకరించిన క్లూస్ టీం**



**వెల్దండ** మండల పరిధి లోని కొత్ర గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి దొంగలు బీభత్సం సృష్టిం చారు. తాళం వేసిన ఇండ్లే లక్ష్యంగా గుర్తుతెలియని దుండగులు తాళాలు విరగ్గొట్టి ఇడ్ల లోకి ప్రవేశించి బీరువాలు పగలగొట్టి చోరికి పాల్పడ్డారు. వివరాల్లోకి వెళితే.. కొత్ర గ్రామానికి చెందిన కడారి పార్వతమ్మ తన కూతురు కొడుకు పుట్టినరోజు వేడుకలకు తనకొడుకు గణేష్‌తో కలిసి శుక్రవారం సాయంత్రం ఊరెళ్ళింది. ఇదే అదునుగా భావించిన దొంగలు శుక్రవారం అర్ధరాత్రి సమయంలో తాళాలు పగలగొట్టి ఇంట్లోని బీరువా ధ్వంసం చేసి బీరువాలోని రూ. 3. 80 లక్షలు ,5 తులాల బంగారు వస్తువులు తీసుకెళ్లినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రధానంగా తాళాలు వేసిన ఇండ్లనే టార్గెట్ చేస్తూ గుర్తు తెలియని దుండగులు శుక్రవారం అర్ధరాత్రి గ్రామంలోని ఎస్సీ కాలనీలో నివాసముంటున్న ముంగలి శెట్టి జంగమ్మ, ఇంట్లో 1తులం బంగారం పత్తిలు, 20 తులాల వెండి గొలుసులు, కవాటి కృష్ణయ్య ఇంట్లో 2 తులాల పైన ఉండే రెండు జతల కమ్మలు, బచ్చుల అక్కమ్మ ఇంట్లో రూ 20 వేల నగదు, బంగారు చేవుల పుల్లలు, తిరుమన్ దాస్ అనసూయ ఇంట్లో రూ 11 వేల నగదు , 5 తులాల వెండి గొలుసులు ,బూత్కూరి వెంకటమ్మ ఇంట్లో రూ. 4వేల నగదు , బూత్కూరి యాదమ్మ రూ. 2 వేలు, ముంగలి శెట్టి పద్మ ఇంట్లో బీరువా ఇస్తే ఎందుకు ప్రయత్నించగా బీరువా తెరుచుకోలేదు. అలాగే ముంగలి శెట్టి లక్ష్మమ్మ ఇంట్లో, ముంగలి శెట్టిలక్ష్మమ్మ శ్రీరాములు, ముంగలి శెట్టి వెంకటయ్య ఇంట్లో కొన్ని డాక్యుమెంట్స్ , కొప్పు చైతన్య ఇంట్లో 14 తులాల వెండి వస్తువులు, షాంపూరి చంద్రయ్య ఇంట్లో, చోరీలకు పాల్పడ్డారు. అలాగే శ్యంపురి యాదయ్య ఇంట్లో చోరీ చేసేందుకు ప్రయత్నించి తాళం ధ్వంసం చేసేందుకు ప్రయత్నించి వదిలేసి వెళ్లారు. సమాచారం తెలుసుకున్న వెల్దండ సీఐ జెట్టి సోమ నరసయ్య, ఎస్ఐ కుమారస్వామి సంఘటన స్థలానికి వెళ్లి జిల్లా కేంద్రం నుంచి క్లూస్ టీమ్ ను రప్పించి దుండగుల ఆధారాలను సేకరించారు. కేసు నమోదు చేసి అతి త్వరలో కేసును పూర్తి చేసామని పోలీసులు పేర్కొన్నారు.

## టాస్క్ ఫోర్స్ దాడుల్లో గంజాయి పట్టివేత



**మద్దూరు మేజర్ న్యూస్ :** గుట్టుచప్పుడు కాకుండా మిరప తోటలో గంజాయి సాగు చేసిన వ్యక్తిని నారాయణపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, కొత్తపల్లి రెవిన్యూ అధికారులు శనివారం పట్టుకున్నారు. మండల కేంద్రానికి చెందిన మున్నూరు నర్సింహులు తన వ్యవసాయ పొలం లో సాగు చేసిన మిరప తోటలో గంజాయి మొక్కలను పెంచుతున్నట్లు సమాచారం మేరకు, దాడులు నిర్వహించి ఒక కేజి 315 గ్రాముల గంజాయి స్వాధీనం చేసీ ఈ మేరకు వివరాలు సేకరించి నిందితుడిని అరెస్టు చేసినట్టు ఎస్ఐ సురేష్ తెలిపారు ఈ దాడుల్లో కొత్తపల్లి తాసిల్దార్ అనిల్ కుమార్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది, కోస్గి సర్కిల్ ఇన్స్పెక్టర్ జనార్ధన్, మద్దూరు యస్ ఐ సురేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 420 గ్రాముల గంజాయి పట్టివేత..



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా పరిధిలో గంజాయి నిర్మూలన ప్రధాన ధ్యేయంగా నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ లో మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ గుడిగండ్ల గ్రామ శివారులోనీ జాతీయ రహదారి పక్కన ప్రబిన నాయక్ %ం/శీ% గౌరంగ్ నాయక్ అనే వ్యక్తి కవర్లో గంజాయి పెట్టుకొని ఉండగా పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి అతని వద్ద నుండి గంజాయి పట్టుకుని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగిందని తెలిపారు. మక్తల్ సిఐ రామ్ లాల్, యస్ ఐ.పర్వతాలు నిందితుని విచారించగా అతను ఒరిస్సా రాష్ట్రనికి చెందిన వ్యక్తి గుడిగండ్ల శివారులోని ఇటుక బట్టీలు గత నాలుగు సంవత్సరాల నుండి పనిచేస్తుండగా ప్రస్తుతం అతని వద్ద నుండి 420 గ్రాముల గంజాయి పట్టుకొని నిందితుని రిమాండ్ కు తరలించడం జరిగిందని సిఐ రామ్ లాల్, యస్ ఐ పర్వతాలు తెలిపారు.

## ఆంగ్ల ఉపాధ్యాయులకు శిక్షణ



**పానగల్ (మేజర్ న్యూస్):** పానగల్ వీపనగండ్ల చిన్నంబావి మండలాలలోని గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్లం బోధిస్తున్న ఉపాధ్యాయులకు శనివారం పానగల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సెకండరీ స్థాయి సముదాయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి తోపాటు ఆర్పీలు ఆంగ్ల ఉపాధ్యాయులకు పలు అంశాలపై శిక్షణ కల్పించారు. ఉన్నతి, లక్ష్య కార్యక్రమాల అమలు, విద్యార్థులు కనీస సామర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్పీలు రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సైన్స్ ప్రయోగాలకు నిలయంగాపాలమూరు జిల్లా మారాలి : డిఈఓ రవీందర్



**మహబూబ్‌నగర్ విద్యావిభాగం మేజర్‌న్యూస్:** జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో టెక్ మహీంద్రా సైన్స్ అకాడమీ మరియు డ్రీం ఫోర్స్ ఫౌండేషన్ సహకారంతో జిల్లా సైన్స్ మ్యూజియంలో ఈ నెల 6 నుండి మూడు రోజుల వరకు జరగనున్న బయోలాజికల్ సైన్స్, ఫిజికల్ సైన్స్ టీచర్ల ఎక్స్పెరిమెంటల్ ట్రైనింగ్ ప్రోగ్రాం ను ప్రారంభించారు. డిఈఓ రవీందర్ మాట్లాడుతూ, ప్రతి టీచర్ కు తను బోధించే సబ్జెక్టు పట్ల పూర్తిస్థాయి పట్టు ఉండాలని, ముఖ్యంగా సైన్స్ టీచర్లకు పాఠ్యాంశాలలో గల ప్రయోగాలపట్ల పూర్తి అవగాహన ఉండాలని, విద్యార్థులకు నిజమైన ప్రయోగాలను తరగతిగది వేదికగా చేసి చూపించే విధంగా సబ్జెక్టును పెంపొందించుకోవాలనే ఉద్దేశంతో ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని చేపట్టామని, దీనిని ప్రతి సైన్సు ఉపాధ్యాయుడు వినియోగించుకో వాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి బి. శ్రీనివాస్, సీఎమ్ఓ బాలు యాదవ్, డ్రీమ్ ఫోర్స్ ఫౌండేషన్ టిఎన్ శ్రీధర్, టెక్ మహీంద్రా ప్రతినిధులు, డ్రీం ఫోర్స్ ఫౌండేషన్ మరియు బయోలాజికల్ సైన్స్ ఫోరం ప్రతినిధులు, వివిధ సబ్జెక్టు ఫోరంల బాధ్యులు జనార్దన్ రెడ్డి, శ్రీకాంత్, నరసింహులు గౌడ్, శంషీర్ ,ప్రవంతి, సత్యానంద్ పాల్గొన్నారు.

## ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని వెలుగొమ్ముల గ్రామంలో మాజీమంత్రి లక్ష్మారెడ్డి సహకారంతో దాదాపు 50 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన ఆలయంలో శనివారం గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. గ్రామస్తులు వీరిని మేళతాళాలతో ఘనంగా ఆహ్వానం పలికారు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మారెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య. టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాండు ఎంపీపీ సుదర్శన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు బాల్ రెడ్డి. సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి గ్రామ సర్పంచ్ అంజమ్మ ఆలయ కమిటీ చైర్మన్ రఘుపతి రెడ్డి మాజీ చైర్మన్ నాగేశ్వర్ గౌడ్. లక్ష్మారెడ్డి. నాయకులు శ్రీనివాసులు. రాజేందర్ రెడ్డి. శేఖర్ రెడ్డి. బంగారు. ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలి : జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారెంటీల పథకాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వనపర్తి జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి వెల్లడించారు. శనివారం అమరచింత మండల పరిధిలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో శనివారం ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ప్రజా పాలన ఆరు గ్యారంటీల దరఖాస్తును ప్రతి ఒక్కరు చేసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వం అర్హులను గురించి సంక్షేమ పథకాలు వెంటనే అందేలా చూడాలని ఆయన కోరారు. ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమ%శీ% లో జడ్పిటిసి మార్క సరోజ వెంకటయ్య. సర్పంచ్ పావని వెంకట్ రెడ్డి. తాసిల్దార్ చాంద్ పాషా. ఎంపీ ఓ నరసింహయ్య. టెక్నికల్ అధికారి రఘు. మోహన్ రెడ్డి. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయాలతో సంబంధం లేకుండా..

# రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటిగా తీర్చిదిద్దుదాం

**- సబ్సిడీ గొర్రెల కోసం కట్టిన డబ్బులకు ధరఖాస్తు చేసుకుంటే తిరిగి ఇస్తాం - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**





**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** రాజకీయాలతో సంబంధం లేకుండా వనపర్తి మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. వనపర్తి మునిసిపాలిటీలో పరిధిలో ని శ్రీనివాసపురం (8వ వార్డు) లో కౌన్సిలర్ వీభూది నారాయణ అధ్యక్షతన ప్రజా పాలన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సబ్సిడీ గొర్రెల కొరకు కట్టిన డబ్బుల కు దరఖాస్తు పెట్టుకుంటే తిరిగి ఇస్తున్నారు.తాను ఆత్మగౌరవం కొరకు పార్టీ వీడానని, ఎవరి ఆత్మగౌరవం దెబ్బ తినకుండా చూస్తానన్నారు. రాజకీయాలతో సంబంధం లేకుండా వనపర్తి మున్సిపాలిటీ లోని అన్ని వార్డులను అభివృద్ధి చేసి వనపర్తి మున్సిపాలిటీ నీ తెలంగాణ రాష్ట్రంలో నే ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుదామని, అందుకు అందరూ వార్డు కౌన్సిలర్లు కలిసి రావాలని ఆయన సూచించారు. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రమని, అంతా అభివృద్ధి చేసేశామనీ ప్రకటించారన్నారు. కానీ ప్రజల సమస్యలు తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రజాపాలన కార్యక్రమం పెట్టీ దరఖాస్తులు స్వీకరించగా, ఇప్పటి వరకు దాదాపు 17వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. దీని బట్టి గత ప్రభుత్వ పనితీరును అంచనా వేయవచ్చున్నారు. శ్రీనివాసపురంలో తన ఇల్లు ఉందని, అందువల్ల స్వంత ఊరు గా భావించి ఇక్కడి అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీనిచ్చారు. వార్డు కౌన్సిలర్ వార్డు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగ వాటి పై స్పందించారు. రోడ్డు విస్తరణ, డబుల్ బెడ్ రూం ఇల్లు, డ్రైనేజీ సమస్య, స్మశాన వాటిక తదితర సమస్యలు ఏమున్నాయో పూర్తి నివేదిక ఇవ్వాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డిని ఆదేశించారు. గత ప్రభుత్వం లో సబ్సిడీ గొర్రెల కొరకు డబ్బులు కట్టి ఇప్పటి వరకు గొర్రెలు మంజూరు కానీ వారి సమస్య పై ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో మాట్లాడటం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వ ఎజెండాలో గొర్రెల పథకం లేనందున డబ్బులు కట్టిన వారు దరఖాస్తు ఇస్తే కట్టిన డబ్బులు తిరిగి చెల్లించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం హయాంలో వనపర్తి జిల్లాకు మంజూరు చేసిన నిధుల పై రాష్ట్ర ముఖ్యమంత్రి తో కలిసి మాట్లాడటం జరిగిందని నిధులు యదావిధిగా మంజూరు చేసేందుకు అంగీకరించినట్లు వెల్లడించారు. భారాసలో పని చేసిన తాను ఆత్మగౌరవం కొరకు పార్టీని వీడానని అందువల్ల ఎవరి ఆత్మ గౌరవం దెబ్బతినకుండా అందరిని సమానంగా చూస్తానని తెలియజేశారు. ప్రోటోకాల్ అనేది తప్పకుండా పాటిస్తామని, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ను ప్రజా పాలనకు ఆహ్వానించవద్దని నేను ఏ అధికారికి చెప్పలేదని వివరించారు. సి.యం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి చెక్కులు ప్రజల వద్దకే వెళ్లి ఇస్తామని తెలియజేశారు. ప్రజా పాలన కార్యక్రమానికి అధికారికంగా ఈరోజు చివరి తేదీ అయినప్పటికీ నీ ఇంకా ఇవ్వని వారు ఉంటే ప్రభుత్వ కార్యాలయాల్లో ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయిన అయిదు గ్యారంటీలు కాకుండా ఏ ఇతర సమస్య ఉన్నా తెల్ల పేపర్ పై దరఖాస్తు రాసి ఇవ్వాల్సిందిగా తెలియజేశారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ మాట్లాడుతూ ఇప్పుటి వరకు ప్రజాపాలన కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ఆహ్వానించలేదని అందుకే రాలేదన్నారు. ఇప్పుడు 8వ వార్డు కౌన్సిలర్ విభూతి నారాయణ పిలవడం వల్ల కార్యక్రమానికి హాజరు కావడం జరిగిందన్నారు. పట్టణ అభివృద్ధిలో వివక్ష లేకుండా అభివృద్ధి చేసుకుందామని, తన వంతుగా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గృహలక్ష్మి పథకం రద్దు చేసినందున అప్పటి లబ్దిదారులు, దరఖాస్తు చేసుకున్న వారికి న్యాయం చేయాలని శాసన సభ్యులను కోరారు. అదేవిధంగా గొర్రెల యూనిట్లకు డి డి లు కట్టిన వారికి తిరిగి డబ్బులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపాలిటీ కి గత ప్రభుత్వం మంజూరు చేసిన 50 కోట్ల నిధులను యదావిధిగా మంజురు చేయించి పట్టణ అభివృద్ధికి వినియోగించాలని కోరారు. ఎంపిపి కిచ్చా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామాల్లో పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా ప్రజాపాలన తీసుకురావడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆరు గ్యారంటీ లు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, వార్డు కౌన్సిలర్ విభూతి నారాయణ ఇతర కౌన్సిలర్లు, జయసుధ, బండారు రాధాకృష్ణ, చిర్ల సత్యం సాగర్, లక్ష్మి, కైరున్ షఫీ, నాగన్న యాదవ్, లక్ష్మి నారాయణ మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహా రెడ్డి, మాజీ సర్పంచి రాములు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో ఆర్యవైశ్య పాత్ర కీలకం

**- ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కసిరెడ్డి**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సామాజిక సేవలో ఆర్యవైశ్యుల పాత్ర కీలకమని తాము సంపాదించిన సంపదలో కొంత భాగం సామాజిక సేవకు ఉపయోగించడం అభినందనీయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడారు తన విజయానికి సంపూర్ణ సహకారం అందజేసిన ఆర్యవైశ్యులందరికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు, అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ని పూలమాలలు శాలువాలతో ఘన సన్మానం చేశారు, కార్యక్రమంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు, జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కల్మిచర్ల రమేష్,, అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, కోశాధికారి శివ జగదీశ్వర్, పి ఆర్ ఓ మిర్యాల రాజయ్య, జిల్లా మహాసభ రాజకీయం కమిటీ చైర్మన్ వాస శేఖర్, దాచేపల్లి శ్రీనివాస్, కార్యనిర్వాహక కార్యదర్శి గంప శ్రీనివాస్, వంగూరు మండల అధ్యక్షులు మేడిశెట్టి సురేష్, వెల్దండ అధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు , వాసవి క్లబ్ అధ్యక్షులు చిదర శ్రీనివాస్, అవోపా అధ్యక్షులు సతీష్ గుప్తా, మండల కౌన్సిలర్ సతీష్, షాన్వాస్ ఖాన్, పాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు తదితరులు ఉన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎస్‌ఏ సంపత్ కుమార్



**ఉండవెల్లి మేజర్ న్యూస్:** శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్ఏ సంపత్ కుమార్ పాల్గొని ప్రతి లబ్ధిదారుడు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేరువయ్యే భాగంలో ప్రజాపాలనకు శ్రీకారం చుట్టిందిఈ ప్రజాపాలన కార్యక్రమంలో ప్రతి లబ్ధిదారుడు దరఖాస్తు చేసుకునే అవకాశం ఏలాంటి వివక్షకు గురికాకుండా మీ వద్దకే అధికారులు వచ్చి లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని సంపత్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.